ప్రజాశక్తి

శుక్రవారం 3 మే 2024 1

అనంతపురం

శ్రీ సత్యసాయి

కంటైనర్ వద్ద పోలీసుల తనిఖీలు

కంటైనర్‌లో రూ.2వేల కోట్లు

అనంతపురం జిల్లా పామిడి నేషనల్ హైవేపై రెండు కంటైనర్లలో వెళ్తున్న భారీ నగదును పోలీసులు గురువారం ఉదయం గుర్తించారు. నాలుగు కంటైనర్లను తనిఖీ చేయగా అందులో రూ.2వేల కోట్లు ఉన్నట్లు గుర్తించారు.

వార్త మెయిన్‌లో..

ప్రత్యేక హోదా
కాంగ్రెస్‌తోనే సాధ్యం 8లో..

సందేశం..
ఓటరు చైతన్యం..! 9లో..

నిర్భయంగా..
ఓటేయండి : ఎస్పీ 16లో..

టార్గెట్ 'పురం'.!

◆ రేపు హిందూపురానికి ముఖ్యమంత్రి రాక ◆ కీలకమైన నియోజకవర్గాలపైనే వైసిపి దృష్టి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఓటమన్నది ఎరుగకుండా హిందూపురం నియోజకవర్గంలో టిడిపి గెలుపొందుతూ వస్తోంది. రాష్ట్రంలోనే టిడిపికి పటిష్టమైన కంచుకోట వంటిది హిందూపురం. అక్కడ ఎలాగైనా ఈసారి వైసిపి జెండాను ఎగురవేయాలని వైసిపి పావులు కదుపుతోంది. రాయలసీమ వైసిపి ఇన్‌ఛార్జిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా ముందు నుంచి దీనిపై ప్రత్యేకమైన దృష్టిని సారించారు. అందులో భాగంగానే మొదట వైసిపిలోనున్న గ్రూపులపై దృష్టి పెట్టారు. ఈ గ్రూపులన్ని పరిశీలించిన తరువాత నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మహమ్మద్ ఇక్బాల్‌ను తప్పించారు. ఆయన స్థానంలో దీపికను తీసుకొచ్చారు. కొత్త అభ్యర్థిని తీసుకురావడం ద్వారా ఈ గ్రూపులను తగ్గించే ప్రయత్నం చేశారు. అయినా ఇవి కొనసాగుతుంటే, ఒకటి, రెండుసార్లు నియోజకవర్గంలో పర్యటించి గ్రూపులకు చెక్‌పెట్టే ప్రయత్నం చేశారు. ఇవి కొంత వరకు సర్దుకున్నా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టిన దాఖలాల్లేవు. ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి కూడా హిందూపురం పర్యటన పెట్టుకోవడం గమనార్హం. శనివారం నాడు హిందూపురం నియోజకవర్గంలో ఆయన పర్యటించి ప్రచారం చేపట్టనున్నారు. దీన్ని బట్టి కీలకమైన నియోజవర్గాలపైనే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టి సారించారన్న చర్చ నడుస్తోంది. మొదట తాడిపత్రి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అక్కడ టిడిపి నుంచి జెసి.ప్రభాకర్‌రెడ్డి తనయుడు జెసి.అస్మిత్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం కూడా కీలకం కావడంతో ఇక్కడి నుంచే వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రచారం ప్రారంభించారు. సత్యసాయి జిల్లాలో హిందూపురం నియోజకవర్గం టిడిపికి కీలకమైంది. 1983 నుంచి అక్కడ టిడిపి ఓటమన్నది లేకుండా ఉంది. ఇదే నియోజకవర్గం నుంచి బాలకృష్ణ ఇప్పటికి రెండుసార్లు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లోనూ గెలుపొందితే హ్యాట్రిక్ కానుంది. ఈసారి టిడిపి రికార్డును బద్దలకొట్టాలని వైసిపి ప్రయత్నాలను ముమ్మరం చేసినట్టుగా కనిపిస్తోంది. ఇందులో భాగంగా ఈ నియోజక వర్గంపై ప్రత్యేకమైన దృష్టిని సారించింది. ఈ ఐదేళ్లలోనూ ముఖ్యమంత్రి పర్యటన ఈ నియోజకవర్గంలో లేదు. తొలిసారిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హిందూపురంలో పర్యటించనున్నారు. ఇది ఇలాగుండగా టిడిపి కూడా విజయాన్ని నిలబెట్టుకునేందుకు అవసరమైన అన్ని రకాల ప్రయత్నాలు ముమ్మరంగా చేపట్టింది. గతంలో ఎప్పుడూ బాలకృష్ణ, ఆయన భార్య వసుందర వరకే ప్రచారానికి వచ్చేవారు. ఈసారి నారా బ్రాహ్మణి కూడా హిందూపురం నియోజకవర్గంలో పర్యటించి తండ్రి విజయానికి కృషి చేస్తోంది. నారా భువనేశ్వరీ కూడా బాలకృష్ణ కోసం ప్రచారాన్ని చేపడుతున్నారు. కంచుకోటను నిలబెట్టుకునేందుకు టిడిపి ప్రయత్నాలు చేస్తుండగా, ఏదో రకంగా బద్దల కొట్టాలని వైసిపి ప్రయత్నాలు చేస్తోంది. వైసిపిలోని గ్రూపులు ఏ మేరకు దారికొస్తాయన్నది చూడాల్సి ఉంది. అది దారికి రాకుండా వైసిపి విజయాన్ని అందుకోవడం అంత సులభం కాదు.



ఎన్నికల వేళ పింఛను కష్టాలు..!

◆ రూ.3వేలకు రూ.300 ఖర్చు ◆ బ్యాంకులు, సేవా కేంద్రాల చుట్టూ వృద్ధుల ప్రదక్షిణలు

ఎండలో వచ్చాను..

నాది హిందూపురం రూరల్ మండలం కొటిపి పంచాయితీ జూమాకులల్లి గ్రామం. మా గ్రామం నుంచి పట్టణానికి బస్సు సౌకర్యం లేక పోయినప్పటికి మండుటెండల్లో ఆటోలో బ్యాంకు ఖాతాకు జమ అయిన పింఛన్ డబ్బులు తీసుకోవాడానికి వచ్చాను. వచ్చే రూ.3వేల పింఛన్‌లో ఆటోకే రూ. 300 ఖర్చు అయ్యింది.

లక్ష్మీనరసమ్మ జూమాకులపల్లి కొటిపి పంచాయతీ.

ఖాతా పని చేయడం లేదంటున్నారు..

తనకు పించన్ డబ్బులు తన ఖాతాలో పడ్డాయి. తీసుకుందామని బ్యాంకుకు వెళ్తే తన ఖాతా ఎన్‌పిఎలో ఉందని బ్యాంకర్లు చెబుతున్నారు. ఎన్‌పిఎలో ఖాతా ఉంటే నగదు ఇచ్చేందుకు వీల్లేదని చెబుతున్నారు. ఈకేవైసి చేసుకోవాలని బ్యాంక్ అధికారులు తెలిపారు. దీంతో పింఛను డబ్బులు తీసుకోకుండానే వెనక్కు వచ్చేశాను.

ముంతాజ్ హిందూపురం.

హిందూపురంలో పింఛన్ కోసం ఎస్‌బిఐ సేవా కేంద్రంలో నిలబడిన వృద్ధులు

ప్రజాశక్తి-హిందూపురం

ఎన్నికల వేల పింఛనుదారులు పడరాని పాట్లు పడుతున్నారు. తీవ్ర వడగాల్పులతో పాటు భరించలేని మండుటెండలో వృద్ధులు తడారిపోతున్న గొంతుతో పింఛను కోసం బ్యాంకులు, ఎస్‌బిఐ సేవా కేంద్రాల ముందు పడిగాపులు కాస్తున్నారు. సాధారణంగా నెల మొదటి తేదీన పింఛన్లు వచ్చేవి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పింఛను పంపిణీలో కాస్త మార్పులు చోటు చేసుకున్నాయి. అందులో భాగంగా ఈ నెల లబ్ధిదారుల ఖాతాల్లోకి పింఛన్ సొమ్ము చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నడవలేనివారికి వారి ఇళ్ల వద్దనే పింఛను ఇచ్చే ఏర్పాట్లు చేసింది. బ్యాంకుల వద్దకు వెళ్లి డబ్బులు తెచ్చుకోలేని వృద్ధులు ఎండవేడిమికి తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీకి ఎన్నికల సంఘం కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. కోర్టు తీర్పు నేపథ్యంలో వాలంటీర్లతో పంపిణీ చేయించవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గత నెల నుంచి వాలంటీర్లతో కాకుండా సచివాలయం ఉద్యోగులు పింఛన్ పంపిణీ చేశారు. అధికారులు ఇంకో అడుగు ముందుకేసి మే పింఛను లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాలో జమచేస్తామన్నారు. బ్యాంకులకు నగదు జమ చేయడం కొత్త సమస్యను తెచ్చిపెట్టింది. హిందూపురం పట్టణంలోని ఎస్‌బిఐ సేవా కేంద్రాల వద్ద ఉదయం నుంచే వృద్ధులు పింఛను డబ్బులు కోసం పడిగాపులు కాశారు. వీరిలో కొంత మంది పింఛన్ తీసుకున్నారు. మరి కొంత మంది వారి బ్యాంకు ఖాతా నిర్వహణ సరిగా లేని కారణంతో కెవైసి చేయించుకుంటేనే నగదు ఇస్తామంటూ బ్యాంకు అధికారులు సూచించారు. మరి కొంత మంది ఖాతాల్లో డబ్బులు

మిగతా 3లో

ఓటు హక్కుపై గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

సజావుగా ఎన్నికలు నిర్వహిద్దాం

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-పుట్లూరు

సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం పుట్లూరు, యల్లనూరు మండలాల్లో కలెక్టర్ పరిశీలించారు. యల్లనూరు మండలంలోని నీర్జాంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 293, పుట్లూరు మండలం శనగలగూడూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 232, 233 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో పోలింగ్ రోజు ఎటువంటి ఇబ్బంది లేకుండా

మిగతా 3లో

పలువురు టిడిపిలో చేరిక

పుట్లూరు : మండల పరిధిలోని కోమటికుంట్ల గ్రామానికి చెందిన 11 వైసిపి కుటుంబాలు కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం టిడిపిలో చేరాయి. ఈమేరకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాసరెడ్డి, శివశంకర్‌రెడ్డి, మధుమోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, జనార్ధనరెడ్డి, చలపతి, రామయ్య, తదితరులు ఉన్నారు.

ఆలయానికి నిత్యావసరాలు వితరణ

నిత్యావసరాలు అందిస్తున్న నిర్మల మురళి

అనంతపురం : పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో సోములదొడ్డి పంచాయతీలోని నవయుగ కాలనీలో ఉన్న పెద్దమ్మ ఆలయంలో అమ్మవారికి వడిబియ్యంతోపాటు ఒకరోజుకు అన్నదానానికి నిత్యావసర సరుకులను వితరణ చేశారు. ఈ సందర్భంగా నిత్యసురభి ట్రస్టు ఛైర్‌పర్సన్ నిర్మలమురళి మాట్లాడుతూ ప్రవాస భారతీయులు శ్రీనివాసులు, తండ్రి కె.ప్రభుప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా బియ్యం పాకెట్‌తోపాటు 29 రకాల వస్తువులు, రూ.2500 నగదును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జి.రాజు, కాలనీవాసులు భారతి, వరలక్ష్మి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మెరిసిన శ్రీనివాస్ పాఠశాల విద్యార్థినులు

ప్రజాశక్తి-బెలుగుప్ప

స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినులు మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో మెరిశారు. ఈమేరకు బెలుగుప్పకు చెందిన బోయ శివయ్య కూతురు హర్షిణి, బోయ జయకృష్ణ కూతురు బోయ లహరి ర్యాంకు సాధించి సీట్లు సాధించారని కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. ముమ్మందు ఇలాంటి విజయాలు, ర్యాంకులను సాధిస్తామని కస్పాండెంట్ ధీమా వ్యక్తం చేశారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు

నాటుసారా స్థావరంపై దాడులు

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్‌బర్ధర్ ఆదేశాల మేరకు కంబదూరు మండల పరిధిలోని పల్లూరు గ్రామ పొలాల్లో ఉన్న నాటుసారా తయారీ స్థావరంపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా వెయ్యి లీటర్ల సారా ఊట ధ్వంసం చేయడంతోపాటు 50 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఒకర్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

పలువురు వైసిపిలో చేరిక

శింగనమల : మండల పరిధిలోని చక్రాయపేట పంచాయతీ పరిధిలోని సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నేతలు గురువారం వైసిపిలో చేరారు. ఈమేరకు జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బుల్లే గోపీ, చిక్కెళ్ల తిరుపాల్, కాయల సతీష్, నీరుగంటి రాము, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, చిక్కెళ్ల మహేంద్ర, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి చేరిన వారితో ఆలూరు సాంబశివారెడ్డి

విద్యుత్ మోటార్ వితరణ

గుంతకల్లు : మండల పరిధిలోని దోసలుడికి పంచాయతీకి అదే గ్రామానికి చెందిన పాల ఈశ్వరగౌడ్ సుమారు రూ.83,000 ఖర్చు చేసి 7 హెచ్‌పి మోటర్‌ను గురువారం వితరణ చేశారు. చాలారోజులుగా దోసలుడికిలో నీటి ఎద్దడి నెలకొంది. ఈ విషయాన్ని గమనించిన ఇద్దరు వ్యక్తులు పాల శంకరప్ప రూ.37వేలు ఖర్చు చేసి బోరు వేయించాడు. నీరు సమృద్ధిగా పడటంతో పాల ఈశ్వర్‌గౌడ్ రూ.83,000 ఖర్చు చేసి విద్యుత్ మోటార్‌ను అమర్చాడు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మోటార్ స్విచ్ ఆన్ చేస్తున్న ఈశ్వర్‌గౌడ్

FORMAT C-1

(for Candidant to Publish in Newsoaoers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and Address of Candidate: **B.K.Parthasarathi, 8-61, R.Maruvapalli (V), Roddam (M)**

Name of Political Party : **TELUGU DESAM**

Name of Election : **General Election for House of the People 2024**

Name of Constituency : **20-HINDUPUR PARLIAMENT**

I, B.K.Parthasarathi a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SI. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM, Penukonda	Cr.No. 45/2024 26.03.2024	Charge sheet not filed	U/s 171 (E) of 188 IPC.On 26-03-2024 at12.30 p.m. to 3.00 p.m., I arranged food for thefollowers of TDP behind my house at Penukonda without permission and as such violated the M.C.C Rules.
2	JFCM, Madakasira	Cr. No. 271/2023 06.11.2023	Action Dropped	U/s 151 Cr.P.C. On 06-11-2023 at 7.00 p.m., I alongwith P.Pulla Rao and other TDP leaders are walking infront of Madakasira Police Station by giving slogans with regard to conduct Dharna against C.M. visit to Puttaparthi
3	JFCM, Dharmavaram	Cr. No. 247/2023 04.10.2023	Under Investigation	U/s 341, 188,r/w 149 IPC. On 04-10-2023 at 10.00 a.m., at Valmiki circle Kanaga napalli, I and 127 other TDP leaders & followers given slogans C.M down violating the Sec. 30 of Police Act.
4	Addl.J.C.J	Cr.No. 167/2023 27.09.2023	Investigated in CC.No. 1077/2023	U/s. 188,341,r/w 34 IPC. On 27-09-2023 at 6.00 p.m., I and other TDP leaders & followers conducted candle rally fromKamma Bhavan to NTR Statue Anantapuram against the arrest of N.Chandra Babu Naidu and obstructed the public violating the 30 Police Act
5	JFCM, Penukonda	Cr.No. 183/2023 16.09.2023	Under Investigation	U/s 188,341, r/w 34 IPC. On 16-09-2023 at 6.00 p.m., at NTR Circle, Penukonda I and 16 TDP leaders protested with Kagadas against the arrest of Ex CM N.Chandra Babu Naidu.
6	JFCM, Penukonda	Cr. No. 181/2023 11.09.2023	Under Investigation	U/s 188, 341 R/w 34 IPC. On 11-09-2023 at 10.45 a.m., on N.H.44 near SKDY Junction Penukonda I and TDP leaders and followers obstructed the Highway wrongfully against the arrest of N.Chandra Babu Naidu.
7	JFCM, Penukonda	Cr.No. 161/2023 09.09.2023	Case closed	U/s 151 of Cr.P.C. On 09-09-2023 at 7.00 am., at YSR Circle, Somandepalli I and 54 TDP leaders and members made dharna by protesting the arrest of former Chief Minister Nara Chandra babu Naidu garu and viol-ated the rules.
8	JFCM, Penukonda	Cr. No. 74/2023 18.03.2023	Investigated in C.C. No. 945/2023	Sec.188, 341, R/w.34 IPC &Sec.51(b) of Disaster Management Act 2005. On 18-03-2023 at at about 11.00 p.minfront of JNTU main gate Anantapuram I and otherTDP leaders protested Dharna with demand to give declaration to B.Rambhupal Reddy who got victory in MLC Elections violating 144 Cr.P.C and 30 Police Act.

9	JFCM, Dharmavaram	Cr.No. 224/2022 27.11.2022	Under Investigation	U/s 341,188,r/w 34. On 27-11-2022 at 12.00 noon. I and other TDP leaders satin-front of C.K.Palli PS restraining the public and raised slogans against local MLA and violated Sec. 30 of Police Act.IPC
10	JFCM, Dharmavaram	Cr.No. 97/2022 26.08.2022	Under Investigation	U/s 153 R/w 34 IPC.On 26-08-2022 at 10.30 a.m.,infront of Ramagiri P.S., I along with other TDP leaders provocated with intention to cause rioting and given slogans against C.M and local MLA.
11	JFCM, Penukonda	Cr.No. 48/2022 28.03.2022	Investigated in CC No. 748	U/s 341, 353, 506 R/w 34 IPC. On 28-03-2022 at about 1.00 p.m., at Roddam P.S. I and 10 other TDP leaders obstructed the Police persons from their duties.
12	JFCM, Penukonda	Cr. No. 305/2021 20.11.2021	Under Investigation	U/s 143, 341, 188, r/w 149 IPC.On 20-11-2021 at 11.00 a.m.,at Ambedkar Circle at Penukonda I and 16 other TDP leaders and followers formed into agroup violating the Sec.30 of Police Act and given slogans against state Govt. and burnt the effigy of CM.
13	JFCM, Penukonda	Cr. No. 301/2021 13.11.2021	Under Investigation	U/s 188, 171 R/w 34 IPC On 13-11-2021 myself and TDP leaders and followers participated in the Rally without taking permission in violation of model code of conduct in view of Mpl. Election Penukonda.
14	JFCM, Dharmavaram	Cr.No. 574/2021 13.09.20212	Awaiting CC Number	U/s 188,R/w 34 IPC and Sec 51 (b) of DM Act. On 13-09-2021 at Dharmava-ram myself other TDP Leaders are alleged that participated in rally in violation of orders U/Sec. 144 Cr.P.C& 30 Police Act& conditions of Covid-19 against cancellation of pension to the sympathis-ers of TDP

(B) Details about cases of conviction for criminal offences :

SI. No	Name of Court and Dates of Orders	Description of offence and Punishment imposed	Maximum Punishment imposed
1	I.Spl. Judl. First Class Magistrate for Railways, Guntakal. 28.07.2016	On 23-12-2010 myself, Palle Raghunatha Reddy, MLA Puttaparthy Varadapuram Suri Gen Secretary, TDP, Anantapur and Mahalakshmi SrinivasTown inchargeTDP, Anantapur have organised Rail Roko by sitting on Railway track near LC GateNo.128(a) KM No.212/5 before arriving the train engine No1618 Express entering into Anantapur Railway Station and climbed on Train Engine and caused detention of train for 25 minutes as protest against the then State Government to do justice to farmers.	Imposed Rupees 300/- U/s 147, 174(a)
2	I.Spl. Judl.First Class Magistrate for Railways, Guntakal. 28.07.2016	On 05-01-2010 the First Informant P.Hanuman tharay appa, A.S.I/RPF/HUP lodged a complaint stating that on 05-01-2010 at about 10-15 hrs while he was in Bandobust duty at Penukonda Railway Station the mob of 200 members of TDP, Congress and Praja Rajyam Party entered into Penukonda Railway Station raising slogans under the leadership of the opposite political party and made agitation by sitting on railway track by stopping the train No.0685express	Imposed fine of Rs.300/ Paid
3	I.Spl. Judl.First Class Magistrate for Railways, Guntakal. 28.07.2016	On 05-01-2010 at 12-40 hrs that a mob of 200 members under the leadership of various political parties entered into Penukonda RailwayStation without permission raising slogans against Chandrasekhar,Telangana leader and demanded United Andhra Pradesh under the leadership of different and mentioned above various political parties.The agitators squatted on the rail track and stopped the train No.2628 Exp. And detained from 12-40 to 13-03 hrs caused detention about23 minutes	Imposed fine of Rs.300/ Paid.

టిడిపి హయాంలోనే ముస్లిముల అభివృద్ధి

నార్పల : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ముస్లిం మైనారిటీలు అభివృద్ధి చెందారని ఆ పార్టీ నాయకులు అలం వెంకట నరసానాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్పల మండల కేంద్రంలోని షాతీఖానాకు టిడిపి ప్రభుత్వంలోనే అత్యధిక నిధులు కేటాయించామని గుర్తు చేశారు. అలాగే జామియా మసీదుకు రూ.కోటి అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. 2014-2019 మధ్యకాలంలో మసీదుల అభివృద్ధి రూ.కోట్లు ఖర్చు చేశామన్నారు. అదే వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్ల పాలనలో మసీదులకు ఏంచేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము అనేకమంది యువతీ, యువకులకు సబ్సిడీ రుణాలు, షాదీ ముబారక్, రంజాన్ తోఫా ఇలాంటి పథకాలు మంజూరు చేస్తే వైసిపి అధికారంలోకి వచ్చాక ఆయా పథకాలను తీసివేసిందన్నారు. వీటితోపాటు అనేక పథకాలను ముస్లిముల కోసం తీసుకొచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ఇప్పుడు కూడా రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తే తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు.

మాటిస్తే నిలబడతాం : పరిటాల సునీత

టిడిపిలోకి చేరిన వారితో పరిటాల సునీత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పరిటాల కుటుంబం ఏదైనా మాట ఇస్తే దానిపై నిలబడుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో, అలాగే వెంకటాపురంలో పరిటాల సిద్ధార్థ సమక్షంలో మొత్తం 270 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి పంచాయతీ నుంచి మాజీ ఎంపిటిసి శేఖర్, ఈశ్వరయ్య, బండి ప్రసాద్, రమణతో పాటు 250 మంది, చెన్నేకొత్తపల్లి మండలం, సుబ్బరాయునిపల్లి గ్రామం నుంచి 10మంది పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే రామగిరి మండలం నసనకోట ముత్యాలంపల్లి గ్రామాల నుంచి 10మంది, కనగానపల్లి మండలం, బద్దలాపురం గ్రామం నుంచి ముగ్గురు పరిటాల సిద్ధార్థ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ వైసీపీలో తగిన న్యాయం జరగలేదనే అందరూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు అనుచరులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కానీ, గ్రామాల్లో చేయాల్సిన పనులు కానీ ప్రకాష్ రెడ్డి చేయలేకపోయారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వాటిని చేసి చూపిస్తామన్నారు. నమ్మిన వారిని కూడా ప్రకాష్ రెడ్డి మోసం చేశారు కాబట్టే.. ఈరోజు ఓటమి అంచుల్లో ఉన్నారని సునీత అన్నారు.

అందరూ టిడిపి వైపు చూస్తున్నారు..!

ఎన్నికల ప్రచారంలో పరిటాల జ్ఞాన

రాష్ట్రంలో అన్ని వర్గాల వారు ప్రస్తుతం టీడీపీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని పరిటాల రవి కోడలు పరిటాల జ్ఞాన తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో ఉదయం, సాయంత్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ప్రచారం నిర్వహించారు. కూటమి మ్యానిఫెస్టోలోని పథకాల గురించి ఆమె వివరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు ఎవరికి ఓటు వేయాలన్నదానిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మ మళ్లీ గెలవాలని.. గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ పాలనతో ప్రజలు విసిగిపోయారని టీడీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల వేళ పింఛను కష్టాలు..!

పడినప్పటికి వివిధ కారణాలతో పాత వాటికి జమ చేసుకున్నామంటూ బ్యాంకర్లు చెబుతున్నారు. దీంతో వృద్ధుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా 43 సచివాయాల పరిధిలో 13,727 పింఛనుదారులు ఉన్నారు. వీరందరికీ రూ.4,16,67,000 నగదు పంపిణీ చేయాల్సి ఉంది. మొత్తంగా 17 రకాల పెన్షన్లను లబ్ధిదారులు అందుకుంటున్నారు. వీటిలో వద్ధాప్య పెన్షన్లు అగ్రభాగాన ఉన్నాయి. మొత్తం పింఛన్లలో దాదాపు 60 శాతానికిపైగా 70 ఏళు పైబడిన వారే ఉన్నారు. వీరంతా బ్యాంకుల వద్ద ఎండలకు నిలబడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 80 ఏళ్ల దాటి కదల్లేని స్థితిలో ఉన్నవారు 10 శాతం వరకు ఉంటారు. వీరంతా బ్యాంకులకు వెళ్లి డబ్బు తెచ్చుకోవడం కష్టమే. సీనియర్ సిటిజన్లు, బ్యాంక్‌లో అకౌంట్ ఉన్న వారు ప్రతి నెలా కొంత మొత్తం మినిమం బ్యాలెన్స్ మెయింటినెన్స్ చేయాల్సి ఉంది. లబ్ధిదారుల్లో ఎక్కువ మంది వద్ధులు, వికలాంగులు, వితంతువులు, మరికొంత మంది మినిమం బ్యాలెన్స్‌ను ఖాతాల్లో ఉంచుకోని పరిస్థితి ఉంది. మరి కొంతమందికి ఆధార్ లింకుతో ఉన్న బ్యాంక్ అకౌంటు ఎన్‌పిఎలో కూడా ఉన్నాయి. పింఛన్ డబ్బు జమకాగానే మైనస్ బాలెన్స్ ఉంటే బ్యాంక్ అధికారులు కట్ చేసుకుంటారని, ఎన్‌పిఎలో ఉన్న ఎకౌంటు మళ్లీ యాక్టివేషన్ చేయించుకునేంత వరకు డబ్బులు రావని ఆందోళన చెందుతున్నారు. రూ.3 వేల పెన్షన్ మొత్తంలో కొంత మెత్తాన్ని మైనస్ బ్యాలెన్స్‌గా బ్యాంక్ అధికారులు కట్ చేసుకుంటే తమకు వచ్చే పెన్షన్ రోజువారి అవసరాలు సరిపోవని, పూట గడవటం చాలా కష్టంగా ఉంటుందని లబ్ధిదారులు వాపోతున్నారు.

సజావుగా ఎన్నికలు నిర్వహిద్దాం

ప్రశాంతంగా ఓటు వేయాలని ఓటర్లను కోరారు. పోలింగ్ రోజు ఎన్నికల కమిషన్ సెలవు ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో ఎవరు అల్లర్లకు పాల్పడినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

ఎన్నికల ప్రచారంలో నందమూరి వసుంధర

వసుంధర దేవికి గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు

ప్రజాశక్తి-హిందూపురం

వచ్చే ఎన్నికల్లో హిందూపురాన్ని మరింత అభివృద్ధి చేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర తెలియజేశారు. గురువారం నాడు హిందూపురం పట్టణంలోని ముదిరెడ్డిపల్లి, ధన్ రోడ్డు, సింగిరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేళాపురం సర్కిల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ గజమాలతో నందమూరి వసుంధరకు స్వాగతం పలికారు. ప్రధాన రహదారిలో ఆమె చేపట్టిన రోడ్ షో కి తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అడగడుగునా మంగళహారతులతో స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. పురం వీధులన్నీ పసుపు మయంగా మారాయి. తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలు గురించి ఓటర్లకు వివరించారు నందమూరి వసుంధర మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం మరింత అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, పల్లా లక్ష్మి కుమార్, పామిశెట్టి శేఖర్, నాగేంద్ర, మంచాల మారుతి, నాయకులు నెట్టప్ప, ప్రియా గంగాధర్, బాచి, పరిమళ, శ్రీదేవి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పురం'లో పరిపూర్ణానంద స్వామి ప్రచారం

ప్రజాశక్తి-హిందూపురం

పరిపూర్ణానంద స్వామికి హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

హిందూపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న పరిపూర్ణానంద స్వామి ప్రచరానికి అపూర్వ స్పందన లభిస్తోంది. గురువారం పట్టణంలోని ముక్కడిపేట, ధనలక్ష్మి రోడ్, నంజుదేశ్వర బిల్డింగ్, కంసాలిపేట, మంగలిపేట, విడి రోడ్, అరుంధతి నగర్, శ్రీకంఠపురంతో పాటు వివిధ కాలనీలల్లో చేపట్టిన స్వామి ప్రచారానికి మహిళలు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తాను విడుదల చేసిన సప్తపది, నవ సంకల్పాల గురించి వివరిస్తూ తనను ఎన్నికల్లో ఆదరించాలని కోరారు.

విద్యాభివృద్ధికి తోడ్పాటు అవసరం

పజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రాంతంలో విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాల్సిన అవసరం అన్ని రాజకీయ పార్టీలపై ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతి పెద్ద పట్టణం హిందూపురంలో. నేటికి పూర్తి స్థాయిలో ప్రభుత్వ విద్యాసంస్థలు లేవన్నారు. ప్రధాన పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో హిందూపురం నియోజకవర్గంలో విద్యాభివద్ధికి తోడ్పాటు నిచ్చే అభ్యర్థులకే మద్దతు ఇస్తాం అన్నారు. నియోజకవర్గంలో అన్ని రకాల అభివద్ధి జరుగుతున్నప్పటికీ, కొన్ని దశాబ్దల కాలంగా విద్యారంగాన్ని గాలికి వదిలేయడం సరికాదన్నారు. హిందూపురం నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల, జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల పదవ తరగతి పూర్తి అయిన ముస్లీం మైనార్టీ విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలో ఫీజులు కట్టే స్థోమత లేక చదువును మధ్యలో మానేసి పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ కళాశాలల వసతి గహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా, సొంత భవనాలు లేక విద్యార్థులు అనేక సమస్యల నడమ నలిగి పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ రకంగా హిందూపురం పట్టణంలో విద్యారంగాన్ని గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. దీంతో పురంలో విద్యా వ్యాపారం కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా మెరుగైన ప్రభుత్వ విద్యా వ్యవస్థని అభివద్ధి చేసి విద్యను వ్యాపారం చేసుకుని విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుంచి ఫీజుల రూపంలో డబ్బులను దండుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలన్నారు. హిందూపురం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఎమ్మెల్యేల అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థులు వాళ్ల మేనిఫెస్టోలో విద్యారంగ సమస్యలను పరిష్కరించే విషయంపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. నూతన కళాశాలలను తీసుకు రావాడంతో పాటు ప్రభుత్వ వసతి గృహాలకు నూతన భవనాలను మంజూరు చేయిస్తామని, పీజీ కళాశాలను తీసుకొస్తామనే హామీ ఇవ్వాలన్నారు. ఇలాంటి వాటిపై హామీనిచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు నరసింహమూర్తి, తరుణ్, జస్వంత్, దేవరాజు, శశి, హర్ష పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers,TV)
Declaration about criminal cases

(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **S.Savitha, Door No: 1-236-9-1, Vajralapeta, Penukonda, Sri Sathya Sai Dist**

Name of Political Party : **Telugu Desam Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Elections-2024 for Andhra Pradesh State Legislatative assembly**

Name of Constituency : **158-Penukonda**

I **S.Savitha**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal Cases

SI. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not applicable	FIR No. 213/2023, Dated: 07/11/2023 of Penukonda Police Station	The said case is closed per RTI Information obtained from S.P,Sri Satya Sai District.	151 Cr.P.C, and Prevention of committing any cognizable offence
2	Not applicable	FIR No. 204/2023, Dated:23/10/2023, of Penukonda Police Station.	The said case is closed as per RTI Information obtained from S.P, Sri Satya Sai District.	151 Cr.P.C, and Prevention of committing any cognizable offence.
3	J.F.C.M Court, Kadiri.	FIR No.247/2023, Dated: 19/09/2023 of Kadiri Town Police Station	Charge Sheet not Filed	188, 341 r/w 34 IPC, Alleged-Unlawful assembly, obstruction of regular Traffic, Public Peace and tranquility and conducting rally without permission.
4	Not applicable	FIR No. 181/2023, Dated:11/09/2023 of Penukonda Police Station	As per the RTI Information obtained from SP, Sri Satya Sai District the said case was registered u/s 151 Cr.P.C and same is closed	188, 341 r/w 34 IPC, Alleged-Unlawful assembly, obstruction of regular Traffic, Public Peace and tranquility and conducting rally without permission
5	Not applicable	FIR No. 180/2023, Dated: 11/09/2023, of Penukonda Police Station	The said case is closed as per RTI Information received from S.P, Sri Satya Sai District.	151 Cr.P.C, Prevention of committing any cognizable offence.
6	Not applicable	FIR No. 179/2023, Dated: 10/09/2023 Penukonda Police Station	The said case is closed as per RTI Information obtained from SP, Sri Satya Sai District.	151 Cr.P.C, Prevention of committing any cognizable offence.
7	Not applicable	FIR No.177/2023, Dated:09/09/2023, of Penukonda Police Station	The said case is closed as per RTI Information obtained from S.P, Sri Satya Sai District.	151 Cr.P.C, Prevention of committing any cognizable offence.
8	Not applicable	FIR No. 132/2023, Dated:05/08/2023 of penukonda Police Station	The said case is closed as per RTI Information obtained from S.P, Sri Satya Sai District.	151 Cr.P.C, Prevention of committing any cognizable offence.

9	J.F.C.M Dharmavaram.	FIR No. 09/2023,dated. .21/01/2023 of Rama giri Police Station	Charge Sheet not Filed.	151 Cr.P.C, Prevention of committing any cognizable offence.
10	ACB Court Banglore.	FIR No: RC0372022A 0015 of year 2022, Dated: 28/10/2022 ACB Banglore Police Station	Charge Sheet not filed.	120B IPC Section 7,8&12 under PC ACT-1988 (as Amended in 2018) Conspiracy obtaining undue advantage by public servant, private person giving undue advantage to public servant, abetment of offences Case registered against Proprietor Mr.C Venkateswara Rao M/s Lakshmi Venkateshwara Constructions in which I am a partner.
11	J.F.C.M Hindupur	FIR No:162/2022, Dated: 19/09/2022 of Lepakshi Police Station	Charge Sheet not Filed,	151 Cr.P.C, Prevention of committing any cognizable offence.
12	Addl. Judicial First Class Magistrate Court, Penukonda	C.C.No. 748/2023 on the file of Hon'ble Addl.Judicial First Class Magistrate Court,Penukonda. in Cr. No:48/2022, Dated:29/03/2022 of Roddam Police Station	Charges have not Framed.	341,353,506 r/w 34 IPC, Criminal Causing obstruction of public servant while discharging his duties and wrongful restraint
13	J.F.C.M Penukonda	FIR No. 305/2021, Dated: 20/11/2021 of Penukonda Police Station	Charge sheet not Filed.	143, 341, 188 r/w 149 IPC,. Un Lawful gathering, violating the orders A.P 30 Police Act and burning effigy of Hon'ble Chief Minister of A.P.
14	J.F.C.M Penukonda	FIR No. 64/2019, Dated: 30/08/2019 of KIA Police Station	Charge Sheet Filed and Hon'ble Court Not Yet Taken on File. J.F.C.M Penukonda.	109, 379, 411 r/w 34 IPC, Alleged that illegal transportation of Gravel
15	J.F.C.M Penukonda	C.C.No. 57/2018 on the file of Hon'ble Prl. Judicial First Class Magistrate Court, Penukonda in Cr .No:46 /2017, Dated :11/04/2017 Penukonda PoliceStation	Posted for Arguments	354,506 IPC, Assault or Criminal Force with intent to outrage modesty of a Women

ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఎన్నికల ప్రచారం

వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

పామిడి : మండలంలోని గజరాంపల్లి, ఎదురూరు, అక్కజాంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వెంకటరామిరెడ్డిని, ఎంపీగా మాలగుండ్ల శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెమ్మక చెన్నకేశవరెడ్డి, లావనూరు శోభ మధుసూదన్‌రెడ్డి, బోగాతి మురళీమోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, జోజోడే కుమార్, పుల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఓబుళాపురం ఓబులేష్, ఓబులేసు, శ్రీనివాసులు, శివారెడ్డి, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలనను అంతం చేద్దాం

ప్రజాశక్తి-నార్పల

సిఎం జగన్ రాక్షసపాలనను అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు తెలిపారు. గురువారం మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం నాశనం అయిందన్నారు. ప్రస్తుతం జగన్ చేపట్టిన సిద్ధం సభలన్నీ అబద్ధపు సభలు అని ఎద్దేవా చేశారు. మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిన పొదుపు సంఘాల డబ్బులు సైతం పార్టీ ప్రయోజనాల కోసం జగన్ వినియోగించుకున్నారని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో రాష్ట్రం గాడిన పడాలంటే చంద్రబాబు సిఎం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, ఆలం నాగార్జుననాయుడు, సుధాకర్‌రెడ్డి, వెంకట నారాయణమ్మ, సాంబశివారెడ్డి, శివారెడ్డి, మాలిరెడ్డి, చంద్రబాబు, లక్ష్మీనాయుడు, లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, జాఫర్, రాజన్న, సత్తి, సుధాకర్, గుత్తా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం : ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన మండల పరిధిలోని దయ్యాలకుంటపల్లికి చెందిన మదిలేటి కుటుంబ సభ్యులకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కట్టప్పగారి రామలింగారెడ్డి గురువారం ఆర్థికసాయం అందజేశారు. మద్దిలేటి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రామలింగారెడ్డి గ్రామానికి చేరుకుని రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్‌కుమార్, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణ, కేసన్న, పెద్దప్ప, సత్తి, వెంకట్, గుండు సత్తి, ఎర్రిస్వామి, వడ్డే సుంకన్న, మైనారిటీ నాయకులు వెంకటాపురం దాదు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం

వెంకటశివుడు యాదవ్‌ను సన్మానిస్తున్న పద్మశాలీయులు

గుత్తి : టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్‌ను పద్మశాలియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక కావడంతో పద్మశాలీయ సంక్షేమ సంఘం నాయకులు వెంకటశివుడు ఇంటికి చేరుకుని శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ వద్ది నాగేంద్ర, దాసా వెల్డింగ్ రాము, కాలవ వెంకటరమణ, టౌన్ బ్యాంకు డైరెక్టర్ జక్కా వీరన్న, మాజీ కౌన్సిలర్ ఎం.వెంకటేశ్వర్లు, హెచ్.పెద్దయ్య, ఎం.తిరుమలయ్య, బిజెపి నాయకుడు కె. మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

టిడిపిలో చేరిన వారితో బండారు లీలావతి

శింగనమల : మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో పలువురు వైసిపి నుంచి గురువారం టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన జానకొండ నారాయణస్వామి, చిన్న ఆంజనేయులు, పాముల నాగేంద్ర, కర్రి సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, మంచాల పూజారి నాగన్న, తదితరులు అనంతపురంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ నివాసంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బండారు లీలావతి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పేట ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీదేవి, ఏకిల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు

పింఛన్ల కోసం
పడిగాపులు
బ్యాంకు వద్ద వృద్ధుల క్యూ

ప్రజాశక్తి-పుట్లూరు

మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ముందు పింఛన్ల సొమ్ము కోసం మండల పరిధిలోని పలువురు వృద్ధులు పడిగాపులు కాస్తున్నారు. మండల వ్యాప్తంగా 5836 మంది పింఛనుదారులు ఉండగా వీరిలో 4003 మందికిపైగా బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్మును జమ చేశారు. బుధవారం మే డే కారణంగా బ్యాంకుకు సెలవు కావడంతో గురువారం ఉదయం నుంచే వృద్ధులు బ్యాంకు ముందు క్యూ కట్టారు. ఎండను సైతం లెక్కజేయకుండా బ్యాంకు సిబ్బంది వచ్చే వరకూ వేచి చూశారు. కనీసం వచ్చేనెలలోనైనా తమ ఇళ్ల వద్దకే వచ్చి పింఛన్ ఇవ్వాలని పలువురు వృద్ధులు కోరారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి, ఇటికలపల్లి సిఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గురువారం అనంతపురం రూరల్ మండలం కందుకూరులో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా అనుమానితుల ఇళ్లు, కళ్లందొడ్లను తనిఖీ చేశారు. అనంతరం ఎన్నికల జరిగే పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తర్వాత ఏర్పాటు చేసిన గ్రామసభలో డీఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా సంకల్పించామన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమన్నారు. ప్రజలు కూడా ఎలాంటి గొడవలకు పోకూడదని సూచించారు.

కళ్లం దొడ్లలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

సచివాలయాల తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ సుబ్బరాజు

బెలుగుప్ప : మండల పరిధిలోని తగ్గుపర్తి, గంగవరం, అంకంపల్లి, దుద్దేకుంట గ్రామాల్లో ఉన్న సచివాలయాలను ఎంపిడిఒ సుబ్బరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం పింఛన్ పంపిణీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చండి..
సర్వసభ్య సమావేశంలో జెడ్పీ వైస్ ఛైర్‌పర్సన్, సర్పంచి నిలదీత

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని జెడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, సర్పంచి సుప్రియ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా నాగరత్నమ్మ, సుప్రియ మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలోని పులుసులనూతల, కోటవీధి, మసీదు కట్ట, గారబోయి కొట్టాలు, ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీతోపాటు పలు కాలనీలతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో నీరులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందుకు అధికారులు స్పందిస్తూ త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపిపి నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి వెంకటలక్ష్మి, ఎంపిడిఒ రాముడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రవీందర్‌నాథ్‌రెడ్డి, ఎంఇఒ కృష్ణయ్య, వెటర్నరీ డాక్టర్ గోవిందరాజులు, హెల్త్ సూపర్‌వైజర్ ఆక్కులప్ప, ఎపిఒలు ఎర్రమ్మ, రమేష్, రామారావు, హెచ్ఇఒ నరేష్, ఎంపిటిసిలు బండ్లపల్లి శంకర్‌యాదవ్, కాటమయ్య, రాజారెడ్డి, పద్మాకర్‌రెడ్డి, రమాదేవి, భాగ్యలక్ష్మి, శారద, వెంకట్ నారాయణమ్మ, వెంకట రమణమ్మ, సర్పంచులు రమణకుమారి, స్వప్న, రామాంజనమ్మ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై నిలదీస్తున్న సభ్యులు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ వినోద్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సౌకర్యంతోపాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని స్థానిక సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ రాముడు, సిఐ శ్రీధర్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, విఆర్ఒలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

యువతా.. ఓటు విలువ తెలుసుకో..
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్‌కృష్ణ

ప్రజాశక్తి-అనంతపురం

యువత ఓటుహక్కు విలువను తెలుసుకుని వచ్చే ఎన్నికల్లో విధిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్‌కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని పాతూరులో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో 'ఓటర్ ఎడ్యుకేషన్, స్వీప్ కార్యక్రమం'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడూ ఓటుహక్కును కలిగి ఉండాలన్నారు. అంతేగాకుండా ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో ఓటుహక్కును వినియోగించుకుని దేశ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, కార్యదర్శులు జి.నందిత, కె.మహేంద్ర, పవన్, ఎస్.మంజుల, నెహ్రూ యువకేంద్ర జాతీయ వాలంటీర్ కురువ జయమారుతి, కురుబ దివ్యతేజ, రెడ్‌క్రాస్ వాలంటీర్లు సాకే రాజా, శ్రీను, పవన్ సాయి పాల్గొన్నారు.

యువతతో ప్రతిజ్ఞ చేస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

16	II Additional Judicial first class magistrate (Mobile court) Anantapuramu.	DVC no 51/2012 Dated: 03-10-2012.	Posted for Arguments	Section 12 of Domestic Violence Act. Alleged to have committed Domestic Violence.
17	Prl.Judicial Magistrate First class Penukonda.	C.C No. 505/2012 in Cr.No:37/2010, Dated: 28/03/2010 Penukonda PoliceStation	Posted for Trail	182,468,471,465, 420,506,109 r/w 34 IPC, Alleged that candidate and others committed forgery, cheating etc., where in Hon'ble Court taken congnigence under sections 420 & 506 r/w IPC

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court & date(S) of oder(S)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:-

1.The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.

2.The matter in newspapers shall be published in font size of at least 12.

3.Details should be given separately for each case in separate rows.

4.If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.

5.The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned

రోబోటిక్ సర్జరీతో క్యాన్సర్‌కు చికిత్స

రోబోటిక్ సర్జన్ డాక్టర్ మొహమ్మద్ షాహిద్

ప్రజాశక్తి-అనంతపురం

వెన్నెముక, యూరాలజీ, గైనకాలజీ, అన్ని రకాల క్యాన్సర్లకు రోబోటిక్ సర్జరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాక్టర్ మహమ్మద్ షాహిద్ సూచించారు. గురువారం నగరంలోని ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ఉన్న సుశ్రుత సెమినార్ హాల్లో రోబోటిక్ సర్జరీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా రోబోటిక్ సర్జరీతో శస్త్ర చికిత్సలు ఏ విధంగా అత్యంత సులభంగా చేయవచ్చో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మల్లి ఇన్వేస్ విధానంలో ఓపెన్ సర్జరీలను అవసరమైన అన్ని సమయాల్లో రోబోటిక్ సర్జరీ ద్వారా తక్కువ సమయంలో శస్త్ర చికిత్స పూర్తి చేయవచ్చున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ అనంత మెడికల్ కళాశాలలోనే డాక్టర్ షాహిద్ 2008లో ఎంబిబిఎస్‌లో చేరి 2013లో ఎంబిబిఎస్ పూర్తి చేసి, నారాయణ మృదయాలయ ఆసుపత్రిలో జనరల్ సర్జరీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రెంటాలజీ ఆసుపత్రి ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ హైదరాబాదులో సర్జికల్ గ్యాస్ట్రియంటాలజీ పూర్తి చేశారన్నారు. అలాంటి ఆయన బిరియాట్రిక్ సర్జరీ, రోబోటిక్ సర్జరీలపై ఫెలోషిప్ పొంది చదివిన కళాశాలలోనే గెస్ట్ లెక్చర్ ఇవ్వడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్.వెంకటేశ్వరరావు, ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ వేముల శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాళ్లు సారోన్ సోనియా, శంషాద్‌బేగం, నవీన్, సీనియర్ వైద్యులు రామస్వామినాయక్, భీమసేన ఆచారి, రామస్వామి, శివశంకర్ నాయక్, సుచిత్ర సౌరి, షహజీర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జన్ డాక్టర్ మొహమ్మద్ షాహిద్‌ను సన్మానిస్తున్న వైద్యులు

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate :**SWAMI PARIPOORNANANDA SARASWATHI S/o Balachandra, 2-514, Sreepeetham, Pithapuram road, Ramanayyapeta, Kakinada, AP - 533005**

Name of Political Party : **INDEPENDENT**

Name of Election: **General Elections to the Legislative Assembly. AndhraPradesh State 2024**

Name of Constituency : **157 - HINDUPUR CONSTITUENCY**

I, SWAMI PARIPOORNANANDA SARASWATHI, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending criminal cases

SI. No	**Name of Court**	**Case No. and dated**	**Status of case(s)**	**Section(s) of Acts concerned and brief description of offence(s)**
1	COURT - XVII ADDL.CHIEF METROPOLITAN MAGISTRATE COURT, NAMPALLY, HYDERABAD	Not Allotted	PENDING TRAIL	A Dharna organized near plot no 128, road no 74Hyderabad's Jubilee Hills saw Sri Paripoornananda Swami and his followers rallying against Kathi Mahesh's derogatory remarks on Lord Ram and Goddess Sita. Despite lacking official permission, they planned a rally from plot no 129 to Yadagiri Gutta, risking public inconvenience and traffic disruption. The event may stirred controversy with provocative speeches and religious denigration, sparking tensions within the community.
2	VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE CUM J.F.C.M. SPECIAL MOBILE COURT, CYBERABAD.	1856/2020	PENDING TRAIL	Accused A-1 Swami Paripoornananda Saraswathi and others formed an unlawful assembly, initiating a procession without proper permission. Their actions inconvenienced the public, disrupting daily activities and causing nuisance within the Saroornagar P.S. limits until they reached Rajiv Chowk. Allegedly, they wrongfully restrained and created public nuisance, violating the Hyderabad City Police Act with common intention.

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

జగన్ అంటే నమ్మకం..'బాబు' అంటే మోసం

ఎం. వీరాంజనేయులు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

సిఎం జగన్ అంటే నమ్మకం.. టిడిపి అధినేత చంద్రబాబు అంటే కుట్రలు, కుతంత్రాలు, మోసాలకు అంబాసిడర్' అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు విమర్శించార. గురువారం మండలంలోని కొట్టాలపల్లి, రాఘవేంద్ర కాలనీ, బీజేపీ కాలనీ, బోయకొట్టాల, బద్రంపల్లి, గోవిందంపల్లి, జంతులూరు గ్రామాల్లో వైసిపి అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటికే తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఆయా పథకాల, సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పలువురు వైసిపిలో చేరిక

మండలంలోని భద్రంపల్లిలో టిడిపికి చెందిన చెరుకూరి వెంకటేష్, వెంకటరాముడు, బుల్లే ఉపేంద్ర, రామాంజనేయులు వైసిపిలో చేరారు. వీరికి ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజనేయులు కలిసి కండువాలు కప్పి ఆహ్వానించారు. సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమం, చేసిన అభివృద్ధిని చూసి వైసిపిలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, శెట్టిపల్లి నరసింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, చిక్కల బాలకృష్ణ, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న వైసిపి నాయకులు

చేనేతలను ఓటు అడిగే హక్కు చంద్రబాబుకు లేదు

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ, ఎన్నికల పరిశీలకులు కెవి.రమణ

ప్రజాశక్తి-వజ్రకరూరు

అధికారంలో ఉన్నప్పుడు చేనేత సమస్యలను పట్టించుకోని చంద్రబాబుకు ఇప్పుడు వారిని ఓటు అడిగే హక్కు లేదని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకులు కెవి.రమణ అన్నారు. గురువారం ఉరవకొండలోని పార్టీ కార్యాలయంలో చేనేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో చంద్రబాబు తన ఎన్నికల మేనిఫెస్టోలో చేనేతలకు 25 హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అదే జగన్ అధికారంలోకి వచ్చాక కరోనా కష్టాలను సైతం అధిగమించి రూ.376 కోట్లు ఖర్చు చేసి చేనేతలను ఆదుకున్నారన్నారు. అంతేగాకుండా చేనేతల పాత బకాయిలు రూ.468.84 కోట్లు చెల్లించారన్నారు. రుణ పరపతి, ముడి సరుకులు, పెట్టుబడికి, నైపుణ్య శిక్షణ తయారీ, విక్రయాలకు, క్లస్టర్ల ఏర్పాటు, మేలైన మార్కెటింగ్‌కు ఈ కామర్స్ దిగ్గజాలతో ఒప్పందాలు వంటికి ఎన్నో చేశారన్నారు. 416 ప్రాథమిక చేనేత కార్మిక సంఘాలకు 250 కోట్లు ఆర్థిక సాయం అందించారన్నారు. అంతేగాకుండా సామాజిక న్యాయంలో భాగంగా 2 ఎంపీలు, 1ఎమ్మెల్యే, 4 కార్పొరేషన్లు, 3 మున్సిపల్ ఛైర్మన్లతోపాటు అనేక పార్టీ పదవులు ఇచ్చిన ఘనత సిఎం గజన్‌కే దక్కుతుందన్నారు. ఇకపోతే ఉరవకొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో మీ సహాయ, సహకారాలు వైసిపికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు చెంగల మహేష్, మీడతల చంద్రమౌళి, కోదండరామిరెడ్డి, ఎంసి.నాగభూషణ, నిమ్మల.వెంకటరమణ, కరూర్.వెంకటేసులు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

టిడిపితోనే ప్రజా సంక్షేమం

ప్రజాశక్తి-గుత్తి

టిడిపితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎన్‌డిఎ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుడు గుమ్మనూరు నారాయణ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను అఖండ మెజార్టీతో మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే పూలకుంట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బర్దివలి, నాయకులు చిన్నరెడ్డి యాదవ్, ఎంకె.చౌదరి, ఎన్.కేశవనాయుడు, రవితేజ, నారాయణస్వామి, కరిడికొండ సూరి, కోనంకి కృష్ణ, బోయ వేణుగోపాల్, శ్రీకాంత్‌చౌదరి, తపిల సుధాకర్, ఎన్.సత్య, రాజా, కొనకొండ్ల సూరి, కళ్యాణి, ఎంఆర్‌పిఎస్ నాయకురాలు కె.సునీత, జనసేన నాయకులు పాటిల్ సురేష్, బోయగడ్డ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు

స్ట్రాంగ్ రూముల పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న అబ్జర్వర్లు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను సాధారణ, పోలీసు అబ్జర్వర్లు ఆన్బూక్ కుమార్, ఇమ్నాలెన్స గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈవీఎం లు, వి.వి. ప్యాట్స్ భద్రపరిచిన తీరును గమనించారు. తొలుత కదిరిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమును అలాగే పుట్టపర్తి ఆర్‌డిఒకార్యాలయం వెనుకవైపునున్న స్ట్రాంగ్ రూములను వేరువేరుగా సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత తదితర చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ ,భద్రత ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏ లోపాలు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే పోలింగ్ రోజు ఓటర్లకు అన్ని వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈవిఎం ల పై ఆయా పోలింగ్ స్టేషన్ల వారిగా గుర్తులు కలిగి ఉన్న నంబరు స్టిక్కర్లను జాగ్రత్తగా అతికించాలన్నారు.

కదిరి అర్బన్ : నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను సాధారణ, పోలీసు అబ్జర్వర్లు ఆన్బూక్ కుమార్, ఇమ్నాలెన్స గురువారంపరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం లు, వి.వి. ప్యాట్స్ భద్రపరిచిన తీరును గమనించారు. తొలుత కదిరిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ గదిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి రిటర్నింగ్ అధికారి వంశీకష్ణ, కదిరి డిఎస్పి శ్రీలత, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, కదిరి తహశీల్దార్ పుల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పుట్టపర్తి రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖ, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, సెక్టార్ అధికారులు విజయకుమార్, మహేష్, చంద్రమ్మ, ఇంజనీర్లు నిర్మల ప్రియ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళా సాధికారత

ప్రజాశక్తి - బుక్కపట్నం

మహిళాభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కోటవీధి, మైనార్టీ కాలనీలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నకృష్ణ, సయ్యద్ బాషా, సంజీవ రాయుడు, వాజిద్, శ్రీనివాసులు, మీసాల మురళి, అశోక్, సతీష్, మన్సూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండల పరిధిలోని ఉస్తిలిపల్లి, బొమ్మల కుంట, మండ్లి పల్లి గ్రామాలలో టిడిపి నాయకులు ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, పోలేపల్లి హరి, మల్లెపూల రవి, తోట సరోజమ్మ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఆపార్టీ స్థానిక నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు.టిడిపి అధికారంలోకి వస్తే పొందే లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాబు, రాజులక్ష్మీపతి, అబ్దుల్ ఖాదర్, ఫక్రుద్దీన్, హరినాథ్, చంద్ర, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : టిడిపి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెలే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ఆపార్టీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓడిసి, కొండకమర్ల, అల్లాపల్లిలో ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి ఆరిఫ్ ఖాన్, షాను, సౌదీ నాగరాజు, బోయపల్లి శివారెడ్డి, ఎద్దుల ప్రమోద్ కుమార్ రెడ్డి, షఫీ, జాకీర్, శంకర్, గంగాధర్, సతీష్ కొండబోయన, పవన్ చంద్ర, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి : కేతిరెడ్డి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

చేనేతల సంపూర్ణ మద్దతు వైసిపికే ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక రేగాటిపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ చేనేత ప్రముఖుడు చింతా అమర్‌తో పాటు 70 కుటుంబాలు వైసిపిలో చేరాయి. పోలేపల్లి ప్రసాద్, పెద్దకోట్ల శేషయ్య, అన్నం నాగరాజు, నారాయణస్వామి, పసుపులేటి వెంకటరమణలతో పాటు 70 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. ధర్మవరంలో ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేపట్టిన అభివద్ధి పనులకు ఆకర్షితుడనై వైసిపిలో చేరినట్లు చింతా అమర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు, తరుణికంటి రమేష్, కాచర్ల అంజి, సిద్దిరాజేష్, గుర్రంరాజ, లాయర్ క్రిష్ణ, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేతిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

అభివృద్ధిని చూసి ఓటు వేయండి : అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాయత్రి దేవాలయం వద్ద 13, 23, 21, 25వ వార్డు ప్రజలు వార్డు కౌన్సిలర్ల, వార్డు ఇన్చార్జిల ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తీర్థాల స్వర్ణలత, పేనుజూరు నాగరాజు, వివిధ వార్డు కౌన్సిలర్లు, నాయకులు తీర్థాల రమణ, ఎస్పీ బాషా, సుభాన్ భాష, కత్తే పెద్దన్న అజంతా కృష్ణ, కోఆప్షన్ మెంబర్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : కూటమి మేనిఫెస్టోను ప్రజలు ఎవ్వరూ నమ్మరని, గతంలో వీరు చేసిన మోసం ఇంకా ప్రజల మదిలోనుంచి చెరిగిపోలేదని ధర్మవరం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దంపెట్ల గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ ముగ్గురు మోసగాళ్లు కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని తమకు ఓటు చేస్తే అభివృద్ధి చేస్తామని జనాలను నమ్మించారన్నారు. అధికారం చేపట్టిన తరువాత ముగ్గురు తిట్టుకొని, కొట్టుకొని విడిపోయారన్నారు. ఇప్పుడు ఇదే మోసగాళ్ల తిరిగి కలిశారన్నారు. ప్రజలు ఈసారీ మోసపోవద్దని సూచించారు. ఈ ఎన్నికల్లో జగనన్నను సీఎం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చల్లా కరుణాకర్‌నాయుడు, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, ఎంపిపి జగ్గిరి త్రివేణి, సహకార సంఘం అధ్యక్షులు చల్లా శ్రీరాములు, ఉప సర్పంచు నార్సింపల్లి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

ప్రజాశక్తి - బత్తలపల్లి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని బత్తలపల్లి ఎస్ఐ శ్రీనివాసులు కోరారు. గురువారం మండలంలోని సంగాల, జ్వాలాపురం, చెన్నరాయపట్నం గ్రామాల్లో తమ సిబ్బందితో కలిసి ఆయన కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపాలు, సోమశేఖరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి, తదితరులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా తేవటం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థనారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం పట్టణంలోని తారకరామాపురం, గుట్ట కింద పల్లి, కొత్తపేట, రామ్ నగర్, లక్ష్మీ నగర్‌లో పర్యటించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, జెవి. రమణ, శ్రీనివాసులు, పోలా లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, వెంకటనారాయణ, సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్‌హెచ్ భాష, మారుతి, నాగార్జున, ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహీర్, నారాయణస్వామి, మునఫ్, జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : కర్షక కార్మిక సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మండలంలోని మహమ్మదాబాద్, కసముద్రం, చెర్లోపల్లి, కాంచన వారిపల్లి, గుండు వారి పల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. పది ఏళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ వారికి దోచిపెడుతోందని విమర్శించారు.కర్షకులు, కార్మికుల గురించి పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి పాలన వల్ల సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై గతంలో టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సంతోష్ రెడ్డి, నల్లమాడ మండల పార్టీ కన్వీనర్ పటాన్ గౌస్‌బాషా, ఎస్సీ సెల్ మోహన్, సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కూటమి రూపొందించిన మేనిఫెస్టో ప్రజలకు నమ్మకం కలిగించడంతోపాటు సూపర్ హిట్ గా ప్రజల్లోకి వెళ్లాయని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం కదిరి పట్టణం లోని 9,10 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కందికుంట ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ అందుకు సంబంధించిన కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుసావిత్రమ్మ, ఫయాజ్ అలీ ఖాన్, రంగారెడ్డి, మహబూబ్ బాషా, టిడిపి నాయకులు బహుఉద్దీన్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలలోనీ మైలే పల్లి, మల్లెంపల్లి, లోచర్ల, కొత్తచెరువు, మధురే బైలు గ్రామాలలో టిడిపి నాయకులు, వడ్డెర్ల సంఘం నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, జరిపిటి కృష్ణమూర్తి టిడిపి అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల ప్రచారంలో పల్లె సింధూర, తదితరులు

ఎమ్మెల్యే అభ్యర్థి సింధూర రెడ్డిని ,ఎంపీ అభ్యర్థి పార్థసారథిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

సందేశం.. ఓటరు చైతన్యం

◆పాలిచ్చే గేదె ధర రూ లక్ష. పెంచుకునే పెంపుడు కుక్క ఖరీదు రూ.20 వేలు. మేకకు రూ.10 వేలు. కానీ ఓటరుకు రూ.500 లేదా రూ.వెయ్యి. జంతువుల ధర కంటే అధ్వానంగా మన ఓటును అమ్ముకుందామా! ప్రలోభాలకు ఆశ పడకుండా నిజాయతీగా ఓటేయాలి.

అయిదేళ్ల అధికారం కోసం వేసే ఓటుకు రూ.500లు తీసుకుంటే రోజుకు రూ. 0. 27పైసలు. రూ. 2 వేలకు రూ.1.10 పైసలు. రూ.5వేలు తీసుకుంటే రూ.2.74 పైసలు చొప్పుల లబ్ది చేకూరుతుంది. దీన్ని బట్టి ప్రజాస్వామ్యాన్ని, మన భవిష్యత్తును ఎంతకు అమ్ముకుంటున్నామో అర్థమవుతోంది.

ఆశ పడితే.. మోసపోక తప్పదు

నాయకులిచ్చే తాయిలాలకు ఆశపడితే మోసపోక తప్పదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయిదేళ్ల పాలనలో నిబద్ధత, నిష్పక్షపాతంగా వ్యవహరించే వారి పట్టం కడితే అభివృద్ధికి బాటలు పడతాయి. అభ్యర్థుల గుణగణాలు, అభివృద్ధి చేసే సత్తా, నాయకత్వ లక్షణాలున్న వారికే ప్రాధాన్యం కల్పిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. ఈ నేపథ్యంలో ఓటర్లు విచక్షణతో ఓటు వేస్తేనే సమాజానికి మేలు చేకూరుతుంది.

శాసనసభ ఎన్నికల వేళ ఓటు ప్రాముఖ్యం చాటుతూనే ఓటర్లు ప్రలోభాల వలలో పడకుండా సామాజిక కార్యకర్తలు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. పాలకులను ప్రశ్నించే ఆయుధాన్ని అమ్ముకోవద్దంటూ అవగాహన కల్పిస్తున్నారు. తాయిలాలకు తలొగ్గితే మన భవిష్యత్తును మనమే అంధకారంలోకి నెట్టుకున్నట్లువుతుందని ప్రచారం చేస్తున్నారు.

రూ. కోట్లలో వ్యయం

ఎన్నికల్లో అభ్యర్థులు చేసే వ్యయం రెండు రకాలుగా ఉంటుంది. ఒక దాన్ని ఎన్నికలు సంఘం నిర్దేశిస్తుండగా, మరో రకమైన ఖర్చును అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా అదనంగా వెచ్చిస్తు న్నారు. అని ఇటీవల ఓ సర్వే సంస్థ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఒక్కో అభ్యర్థి రూ.20 కోట్లకు పైగా ఖర్చు చేసేందుకు వెనుకాడటం లేదని తేల్చింది. ఈసీ నిబంధనల మేరకు ఒక్కో అభ్యర్థి ఖర్చు రూ. 10 లక్షలకు మించరాదు. అయితే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మద్యం, మాంసం, బంగారు, వెండి ఆభరణాలు, చీరలు, గడియారాలు ఇలా వివిధ రకాల కానుకలను ఎర వేస్తున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, ఇతర ఏ సంఘటనలకు తావివ్వకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.సమసాత్మకమైన పోలింగ్ స్టేషన్ల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పుట్టపర్తి మండలంలోని నిడి మామిడి, రాచువారి పల్లి, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఆయా గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సిఐ రాగిరి రామయ్య, ఎస్ఐ కృష్ణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

మాక్ పోలింగ్‌తో పారదర్శకత

ఎన్నికలు ముగియగానే ఓడిపోయిన అభ్యర్థులు, పార్టీలు వెంటనే విమర్శించేది ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లనే. టాంపరింగ్ చేశా రంటూ ఆరోపిస్తుంటారు. అయితే విమర్శలకు తావు లేకుండా తప్పనిసరిగా మాక్‌పోలింగ్ (మాదిరి ఎన్నిక) నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు ఉన్నాయి. ఈవీఎంలు ప్రవేశపెట్టినప్పటి నుంచి ఆయా పార్టీల అభ్యర్థుల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహిస్తున్నారు. యంత్రాలలో పొరపాట్లు ఉంటే ఇట్టే తెలుసుకోవచ్చు.

ఓటింగ్ ప్రారంభానికి ముందు కేంద్రాల్లో పోలింగ్ ఏజెంట్లు ఈవీఎం, వీవీ ప్యాట్, సీయూలు సరిగా పని చేస్తున్నాయో లేదో తెలుసుకుంటారు. పోలింగ్ సమయానికి 15 నిమిషాల ముందుగా మాక్‌పోలింగ్ చేపడతారు. కనీసం 50 ఓట్లు వేస్తారు. సమాచారాన్ని మొత్తం తొలగించి ఏజెంట్ల సంతకాలు తీసుకుంటారు. పోలింగ్ కొనసాగుతున్నప్పుడు ఈవీఎం పని చేయకపోతే సీయూ, బీయూ, వీవీప్యాట్లు మారుస్తారు.

సిరా గుర్తుపెట్టే వేలు లేకపోతే..!

ఓటు వేసేముందు ఎడమచేయి చూపుడు వేలుకు సిరా చుక్క పెడతారనే విషయం తెలిసిందే. అయితే ఓటరుకు ఎడమచేతి చూపుడు వేలు లేకపోతే..? మరి ఏ వేలికి సిరా గుర్తు పెట్టాలనే ప్రశ్న తలెతొచ్చు. ఎన్నికల సంఘం దీనికి ప్రత్యామ్నాయం చూపింది. ఎడమచేతి చూపుడు వేలు లేకపోతే మధ్యవేలుకు, అదీ లేక పోతే బొటనవేలుకు సిరాచుక్క పెట్టే అవకాశం ? కుడిచేయి చూపుడు వేలుకు, అదీ లేకుంటే మధ్య వేలుకు, ఆ తర్వాత ఉంగరం వేలు, చిటికన వేలు, చివరికీ కుడిచెయ్యి బొటనవేలుకు చుక్క పెడతారు. ఒకవేళ ఎడమ, కుడి చేతులకు వేళ్లులేని పక్షంలో వేళ్ల మొదలు మధ్యభాగంలో లేదా ఇంకా చెయ్యి పైభా గంలో సిరా చుక్క పెడతారు.

ఓటేస్తూ సెల్ఫీ నిషిద్ధం..

పోలింగ్ కేంద్రంలో ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో చరవాణితో సెల్ఫీలు దిగడం లేక ఇతరులకు చూపించడం నిషిద్ధం. ఒకవేళ అలా చేస్తే నిబంధన 49ఎం (ఓటు రహస్యం), బహిర్గతం నియమం మేరకు ఎన్నికల అధికారులు గుర్తించి ఓటరును బయటకు పంపిస్తారు. ఆ ఓటును నిబంధన 17ఎ లో నమోదు చేస్తారు. లెక్కింపు సమయంలో ఆ ఓటును పరిగణనలోకి తీసుకోరు. నిబంధన 49ఎన్ ప్రకారం అంధులైన ఓటర్లు తాము ఓటు వేయడానికి 18 సంవత్సరాలు దాటిన సహా యకుడిని వెంట తీసుకెళ్లొచ్చు. సహాయకుడు అతని ఓటును బహి ర్గత పర్చనని నిబంధన 10లో ధ్రువీకరించాల్సి ఉంటుంది.

ధరావతు.. ప్రజాదరణకు గుర్తు

మీ పార్టీ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా తెచ్చు ఆంగోలేదు ప్రజల మద్దతు లేని వ్యక్తిని పోటీలో నిలబెట్టారంటూ తరచూ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల్లో వినిపించే మాటలు. డిపాజిట్టునకు అంత ప్రాముఖ్యం ఉటుంది మరి. కేవలం అభ్యర్థి కట్టిన డబ్బు తిరిగి రావడమే కాదు. అతడికి, పార్టీకి ఉన్న ప్రజాదరణ, నియోజకవర్గంలో అభ్యర్థికి మొత మంది ఓకుర్ల మద్దతు ఉండనే విషయాన్ని ఇది తెలియజేస్తుంది.

లఅసలేంటీ డిపాజిట్? : నియోజకవర్గ ఓట్ల లెక్కింపు సమయంలో నోటాకు వేసినవి, పోస్టల్ ఓట్లలో చెల్లకుండా పోయిన ఓట్లను తొలగిస్తారు. ఆ తర్వాత ఉన్న చెల్లుబాటైన ఓట్లలో 1/6 వంతు సావించిన వారికి డిపాజిట్ తిరిగి చెల్లిస్తారు. అంతకంటే తక్కువ మొత్తంలో ఓట్లు సాధించిన వారి డిపాజిట్‌ను జప్తు చేస్తారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న ప్రచారం

ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఫెక్సీ

ప్రజాశక్తి-హిందూపురం

ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తగ్గుతున్న నేపథ్యంలో దాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2కే రన్, అవగాహన సదస్సులు నిర్వహించిన అధి కారులు తాజాగా వివాహ ఆహ్వాన నమూనాలతో ఓటర్లు ఆకట్టుకునేందుకు ప్రధాన కూడలల్లో ప్రత్యేక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఇలాంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రజాస్వామ్య పండుగ ఆహ్వానం పేరిట ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇందులో ముహూర్తం అంటూ 13 - 05 - 2024 సోమవారం, సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, ఆహ్వానించు వారు జిల్లా కలెక్టర్, సంబంధిత అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి పేరుతో ఈ ఫ్లెక్సీని రూపొందించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఆయా ఫ్లెక్సీలను స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. గతానికి భిన్నంగా ఆహ్వానం పేరిట అధికార యంత్రాంగం ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న ప్రచారం చేపట్టింది. ఈ ప్రయత్నాలు ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తాయో వేచి చూడాల్సిందే.

న్యాయవాదులతో సమావేశమైన సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

న్యాయవాదులతో రఘువీరా ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలోని బార్ అసోసియేషన్ భవనంలో గురువారం సిడబ్ల్యుసి మెంబర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదా, విభజన హామీలతో పాటు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు హెచ్ఎస్ నారాయణగౌడ్, కర్రెన్న, లోకేష్, త్రిలోక్, భాస్కర్, లోకేష్, క్రిష్టప్ప, సికె.హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ శాసనమండలి ఛైర్మన్ షరీఫ్

టిడిపి హయాంలోనే ముస్లిముల అభ్యున్నతికి పెద్దపీట

శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, పరిశీలకులు పర్వీన్‌తాజ్

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు హయాంలోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట వేశారని శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు పర్వీన్ తాజ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎవిఆర్ ఫంక్షన్ హాలులో గురువారం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో షరీఫ్, పర్వీన్ తాజ్‌తో పాటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో అన్ని వర్గాల వారిని ఆదుకున్నారని, అందులో భాగంగానే ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ముస్లిం మైనారిటీల హక్కులు, అభివృద్ధి కోసం టిడిపి నిరంతరం కృషి చేస్తుందన్నారు. కావున ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజును, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని కోరారు. ముస్లిం మైనార్టీల కోసం టిడిపి పని చేస్తుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు భక్తర్‌సాబ్, ముస్లిం మైనారిటీ మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో దళితుల ఆత్మీయ సమావేశం

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో గురువారం దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని దళిత వాడలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది దళితులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

డీఎస్పీ బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మారంపల్లి కాలనీలో గురువారం ఆయన సిఐ, ఎస్ఐలతో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిబంధనలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు ప్రతి పౌరుని జన్మ హక్కు అని ఎన్నికల రోజు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని డీఎస్పీ సూచించారు. ఓటర్లు రాజకీయ పార్టీల ప్రలోభాలకు తలొగ్గకుండా మంచి అభ్యర్థులకు చిత్తశుద్ధితో ఓటు వేసి సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. అలాగే పోలింగ్ రోజున అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కవాతులో డీఎస్పీతో పాటు సిఐ హరినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో : కళ్యాణదుర్గం పట్టణంలోని మారంపల్లి కాలనీలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Kandikunta Venkata Prasad, Door No.3-5 Beside Rama Swamy Temple, Hindupur Road, Kadiri-515 591, Sri Sathya Sai District.**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Elections of Legislative Assembly, A.P. 2024**

Name of Constituency : **161-KADIRI constituency**

I Kandikunta Venkata Prasad ,(name of candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Not applicable	Cr.No. 247/2023 of Kadiri Town P.S. 19-09-2023	Crime Stage	Sec.188; 341 r/w 34 of IPC: Disobedience to order duly, promulgated by public servant; Punishment for wrongful resistant; ACt done by several persons in furtherance of common intention.
2	Not applicable	Cr.No. 244/2023 of, Kadiri Town P.S. , 16-09-2023	Crime Stage	Sec.143, 341;188 r/w 149 of 1PC. Being member of unlawful assembly; Punishment for wrongful resistant; Disobedience to order duly promulgated by public servant] every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
3	Not applicable	Cr. No. 167/2023 of Anantapur II Town P.S. 27-09-2023	Crime Stage	Sec.188, 341 r/w 34 of IPC. Disobedience to order duly promulgated by public servant; Punishment for wrongful resistance; Act done by several persons in furtherance of common Intention.
4	Not applicable	Cr.No. 92/2023 of Kadiri Town P.S. 27-02-2023	Crime Stage	Sec.147, 148, 307, 324, 506 r/w 149 of IPC; Sec.3(1)(r)(s) of SC, ST POA Act. Punishment for rioting; rioting armed with deadly weapons; attempt to murder; voluntarily causing hurt by dangerous weapons or means; punishment for criminal intimidation; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object; intentionally insults or intimidates with intent to humiliate a member of a'Scheduled Caste or a Scheduled Tribe in any place within public view.
5	Not applicable	Cr.No. 91/2023 of Kadiri Town P.S. 26-02-2023	Crime Stage	Sec.147, 148, 332 r/w 149 of IPC. Punishment for rioting; rioting armed with deadly weapons; voluntarily causing hurt to deter public servant from his duty; every member of unlawful assembly guilty of offence, committed in prosecution of common object.
6	Not applicable	Cr.No. 90/2023 of Kadiri Town P.S. 26-02-2023	Crime Stage	Sec.147, 148, 448, 324, 353 r/w 149 of IPC Punishment for rioting; rioting armed with deadly weapons; punishment for house trespass; voluntarily causing hurt by dangerous weapons or means; assault or criminal force to deter public servant from discharging of his duty; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.

7	Not applicable	Cr. No. 88/2023 of Kadiri Town P.S. 25-02-2023	Crime Stage	Sec.147, 148, 353, 506 r/w 149 of IPC. Punishment for rioting; rioting armed with deadly weapons; assault or criminal force to deter Public servant from discharging of his duty; punishment for criminal intimidation; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
8	Not applicable	Cr. No. 314/2022 of Kadiri Town P.S. 21-11-2022	Crime Stage	Sec.341, 188, 143 r/w 149 of IPC. Punishment for wrongful resistant; Disobedience to order duly promulgated by public servant; Being member of unlawful assembly; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
9	Not applicable	Cr. No. 279/2022 of Kadiri Town P.S. 14-10-2022	Crime Stage	Sec.153-A, 500, 505, 509 of IPC. Promoting enmity between two groups; punishment for defamation; statements conducing to public mischief; word, gesture or act intended to insult the modesty of a women.
10	Not applicable	Cr. No. 242/2022 of Kadiri Town P.S. 24-08-2022	Crime Stage	Sec.353 r/w 34 of IPC. Assault or criminal force to deter public servant from discharging of his duty; Act done by several persons in furtherance of common intention.
11	Not applicable	Cr. No. 579/2021 of Kadiri Town P.S. 07-11-2021	Crime Stage	Sec.504, 506, 509 r/w 34 IPC Sec.66- E, 67-A IT Act, 2008. Intention to insult with intend to provoke breach of peace; punishment for criminal Intimidation; word, gesture or act intended to Insult the modesty of a women; Act done by several persons in furtherance of common Intention; whoever intentionally or knowingly captures, publishes or transmits the image of a private area of a person without his/her consent under circumstances violating the privacy of person; punishment for publishing or transmitting of material containing sexually explicit act in electronic form.
12	I AJFCM Court, Anantapuramu	Cr.No. 275/2021 of Anantapur 11 Town' P.S. 24-05-2021	Summons stage	Sec.188 of IPC, Sec.51(b), 54 DMA, 2005: Disobedience to order duly promulgated by public servant; Failure of an officer to perform the duty under the Act; Punishment for false, warning.
13	Not applicabl	Cr.No. 243/2021 of Kadiri Town P.S. 29-05=2021	Crime stage	Sec.188 r/w 34 of IPC;-Sec.51(b) of D.M.Act, 2005: Disobedience to order duly promulgated by public servant; Act done by several persons in furtherance of common intention; Failure of an officer to perform the duty under the Act.
14	Not applicabl	Cr.No. 188/2021 of White Fields P.S.	Crl. P.No. 1621 /2023 filed before Karnata High Court; stayed, further investigation.	Sec.506; 447, 324 r/w.34 of IPC. Punishment for criminal intimidation; Criminal trespass; voluntarily causing hurt by dangerous weapons or means; Act done by several persons in furtherance of common intention.

సమ్మె కాలపు డిమాండ్లు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాయదుర్గం

గతంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేపట్టిన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరు గురువారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికా ర్జున, మున్సిపల్ కార్మికులు తిప్పేస్వామి, చంద్ర, విజయ్, మల్లేష్, తదితరులు రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ కిషోర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలపు వేతనం, సంక్రాంతికి ఇస్తామన్న రూ. వెయ్యి ఇవ్వాలని కోరారు. జనవరి నెలకు సంబంధించిన ఆరోగ్యపు భత్యం రూ. 3,100, ఏప్రిల్ నెలకు సంబంధించిన వేతనాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. ఈ నెల 7వ తేదీలోగా తమ డిమాండ్లు పరిష్కరించక పోతే అన్ని సేవలు నిలిపివేస్తామని స్పష్టం చేశారు.

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బొమ్మనహాల్

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఎంపిపి పద్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. అయితే సమావేశంలో ఎలాంటి అంశాలపై చర్చించకుండానే ముచ్చటగా 3 గంటల్లోపే ముగించడం గమనార్హం. ముందుగా మండల వ్యాప్తంగా గత 3 నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రగతిని అధికారులు చదివి వివరించారు. వేదవతి నదిలో వేసిన బోరు బావుల్లో నీటి మట్టం తగ్గిపోయి బొల్లనగుడ్డం, లింగదహాల్, కొలగానపల్లి, ఏలంజి, ఉద్దేహాల్, కొత్తూరు, నేమకల్లు, తదితర గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో కార్డుదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయడం లేదని పలువురు సభ్యులు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఓటరు స్లిప్పులు వ్యక్తిగతంగా వారికే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధి పనుల్లో సమయపాలన పాటించాలని అధికారులకు తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రఘునాథ్, ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి, కోపరేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు : సిఐ

ప్రజాశక్తి-డి.హీరేహాల్

సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని రాయదుర్గం సిఐ ప్రసాద్‌బాబు తెలిపారు. ఈ నెల 13వ తేదీ ఎన్నికల పోలింగ్‌లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం కాదలూరు, దొడఘట్ట గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలు పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణ కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. కవాతులో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ ప్రసాద్‌బాబు

వాలంటీర్లు రాజీనామా

డి.హీరేహాల్ : మండలంలోని ఓబుళాపురం, నాగలాపురం, డి.హీరేహాల్ గ్రామపంచాయతీలు, గ్రామ సచివాలయాల పరిధిలో వాలంటీర్లుగా పని చేస్తున్న పలువురు గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనా మా లేఖలను ఎంపిడిఒ రఘునాథ్‌కు అందజేశారు. వారి వెంట ఓబుళాపురం సర్పంచి బోయ మల్లికార్జున, సత్యప్ప ఉన్నారు.

6న రాణిసత్రం టోల్‌గేట్ వేలం

రాయదుర్గం : దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న రాణి సత్రం ప్రయివేటు బస్టాండ్ ఆవరణలో ఏడాది పాటు అందులో ప్రవేశించు వాహనాలు, బండ్లు, ఇతర తాత్కాలిక దుకాణాల నుంచి టోల్‌గేట్ పన్ను వసూలు చేసుకునేందుకు ఈ నెల 6వ తేదీ ఉదయం 11 గంటలకు కోటలోని ప్రసన్న వెంకటరమణస్వామి ఆల యంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి కె.నరసింహా రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి 2025 మే నెల 16వ తేదీ వరకూ రాణి సత్రం టోల్‌గేట్ రుసుము వసూలు చేయుటకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు రూ. లక్ష ధరావత్తు సొమ్ము చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చు అన్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణపై 5న సమావేశం

రాయదుర్గం : పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఈ నెల 5వ తేదీ ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి కె.నరసింహారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకూ నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో పాల్గొని ఉత్సవాల నిర్వహణకు సంబంధించి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఈఓ కోరారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ఓటు అభ్యర్థిస్తున్న కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి అర్బన్

బలిజ సంఘ సోదరులకు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.బలిజ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ బలిజ సోదరులకు కళ్యాణమండపంతో పాటు, బలిజల డిమాండ్లను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీలో శ్రీకృష్ణదేవరాయ విగ్రహాన్నిఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్, శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షులు రమేష్, పిడుగు నరసింహులు, లక్ష్మణ్ రమేష్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 9,10,11 వార్డులలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో వైసీపీ చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలు ఓటర్లకు వివరించారు. మైనార్టీ సోదరులకు టిడిపి అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూటమి టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తరపున ఆ పార్టీ శ్రేణులు విస్తతంగా ప్రచారం చేపట్టారు. గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లిలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఆవార్డు మాజీ కౌన్సిలర్ రాజప్ప, ఎనుములపల్లిలో పుట్టపర్తి టిడిపి యువ నాయకులు రామ్ లక్ష్మణులు, ప్రశాంతి గ్రామ్ వద్ద ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్కపట్నం : ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి కి మద్దతుగా గురువారం మండల పరిధిలోని కొట్టాల చిలకలగడ్డ పల్లి మధురై బైలు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు ప్రజలు చమరగీతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ప్రజలకు కన్నీళ్లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, కన్వీనర్ మలిరెడ్డి,పెద్దరాసు సుబ్రహ్మణ్యం, పెద్ద సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

పుట్టపర్తి అర్బన్ : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి మున్సిపాలిటీ పరిధిలో పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండాలో ఇంటింటికి వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు అందే పథకాలతో పాటు జరిగే అభివృద్ధి గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. సాయంత్రం పెద్ద కమ్మవారిపల్లిలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు బెస్త చలపతి, పిసి .గంగన్న, మాజీ పుడా చైర్మన్ సుధాకర్ నాయుడు, మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, సామకోటి ఆదినారాయణ, నాయకులు గూడూరు ఓబులేసు, ఆవుల సుబ్రహ్మణ్యం, అంబులెన్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వందమంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి ముదిగుబ్బ

మండల కేంద్రంలోని నాలుగు సచివాలయాలు, సంకేపల్లి గ్రామంలోని సచివాలయానికి చెందిన వందమంది వాలంటీర్లు రాజీనామా చేశారు. వీరు తమ రాజీనామా లేఖను ఆయా సచివాలయాల సెక్రటరీలకు అందజేశారని ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి తెలిపారు

'పొగాకు' నష్టాలపై అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైం

పొగాకు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవగాహన కల్పించారు. గురువారం పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డీసీఎం త్రిలోక్‌నాథ్ ప్రయాణికులకు, దుకాణ యజమానులకు పొగాకు పదార్థాలు అమ్మకాలు, వాడకాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. బహిరంగ ప్రదేశాలలో వీటిని విక్రయిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

పుట్టపర్తిలో పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పట్టణంలో అర్బన్ సిఐ వెంకట కొండారెడ్డి, ఎస్ఐ మధు చంద్రుడు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గురువారం పట్టణంలోని చిత్రావతి రోడ్డు, సమాధి రోడ్డు, ప్రధాన రహదారిలో పలు దుకాణాలలో తనిఖీలు చేశారు. అనంతరం ఎన్నికల నియమాల గురించి పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

15	Not applicable	Cr.No. 73/2021 of Kadiri Town P.S. 14-03-2021	Crime Stage	Sec.188, 143, 153-A r/w 149 of IPC. Disobedience to order duly promulgated by public servant; Being member of unlawful assembly; Promoting enmity between two groups; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
16	Not applicable	Cr.No. 72/2021 of Kadiri Town PS. 10-03-2021	Crime Stage	Sec.143 r/s 149 of IPC. Being member of unlawful assembly; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
17	Not applicable	Cr.No. 211/2019 of Kadiri Town P.S. 30-08-2019	Crime Stage	Sec.147, 186, 341 r/w 149 of IPC and Sec.32 of Police Act, 1861. Punishment for rioting; obstructing public servant in discharging of public functions; punishment for wrongful resistant; every member of unlawful assembly guilty of offence'committed in prosecution of common object; and someone doesn't follow the rules.
18	Not applicable	Cr.No. 70/2019 of Kadiri Town P.S.	Crime Stage	Sec.188 of IPC. Disobedience to order duly promulgated by public Servant.
19	AJFCM Court, Kadiri	Cr.No. 38/2019 of Kadiri Rural P.S.	Examination stage	Sec.285, 435,188 "r/w 34 of IPC. Negligent conduct with respect to fire or combustible matter; mischief by fire or explosive substance with intent to cause damage to amount of one or ten rupees; Disobedience to order duly promulgated by public servant; Act done by several persons in furtherance of common Intention.
20	Not applicabl	Cr.No. 57/2018 of Kadiri Town P.S.	Crime Stage	Sec.323, 506 r/w 34 of IPC. Punishment for voluntarily causing hurt; Punishment for criminal intimidation; Act done by several persons In furtherance of common Intention.
21	AJFCM Court, Kadiri	Cr.No. 120/2018 of Kadiri Town P.S.	Crime Stage	Sec.500, 506, 109 r/w 34 of IPC and Sec.156 (3) of Cr.P.C. Punishment for defamation; Punishment for criminal intimidation; punishment of abetment if the Act abetted is committed in consequence and where no express provision is made for its punishment; and any magistrate empowered u/Sec.190 may order such an investigation as above mentioned.

(B) Details about cases of conviction for criminal offences:

SI. No	Name of Court & Date (s) of Order (s)	Description of office (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not applicable	Not applicable	Not applicable
2	Not applicable	Not applicable	Not applicable
3	Not applicable	Not applicable	Not applicable

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:

1. The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspapers shall be published in font size of atleast 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.

5, The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Forma C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned. (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

Sd/-
KANDIKUNTA VENKATA PRASAD,
161-KADIRI Assembly Constituency,

పాలకులకు చిత్తశుద్ధి లేదు

ప్రజాశక్తి-రాయదుర్గం : మున్సిపాలిటీలో చెత్త నిర్వహణపై పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బిసిపై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాపరెడ్డి విమర్శించారు. ఆయన గురువారం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. ప్రధాన రహదారు ల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోసం ఓటు వేయాలని కోరారు.

సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పేదల సంక్షేమమే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

పేదల సంక్షేమమే టిడిపి ధ్యేయమని ఆ పార్టీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, జరిపిటి కృష్ణమూర్తి తెలిపారు. టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా గురువారం వారు మండలంలోని పోతులకుంట, మల్లంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరారెడ్డిని, ఎంపిగా బికె.పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు లోచర్ల పెద్దన్న, చంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని గెలిపించండి

రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి : జగన్ సంక్షేమ పాలన నిరంతరాయంగా కొనసాగాలంటే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపిం చాలని రాప్తాడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు. ఆయన గురువారం హిందూ పురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మతో కలిసి మండలంలోని ధ్యామాజీపల్లి, ముష్టికోవెల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో జగన్ అమలు చేసిన సంక్షేమ పథకా లు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

టిడిపిలో చేరిన వైసిపి నేతలతో కాలవ శ్రీనివాసులు

వైసిపి నాయకుడు టిడిపిలో చేరిక

రాయదుర్గం : రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్, వైసిపి నాయకుడు ఇల్లూరి శ్రీనివాసులు టిడిపిలో చేరారు. పట్టణంలోని బలిజ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఇల్లూరి శ్రీనివాసులు టిడిపిలో చేరగా రాయదుర్గం అసెంబ్లీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఆయనకు పార్టీ కండు వా వేసి సాదరంగా ఆహ్వానించారు. అలాగే వైసిపి నాయకుడు జకాతి కృష్ణమూర్తి, తదితరులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సంపత్ కుమారి, పూజారి శివ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ ప్రచారం

రాయదుర్గం : రాయదుర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు మద్దతుగా గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. వైకె.విశ్వనాథ్ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆయన కాలవ శ్రీనివాసులుతో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని 19, 22 వార్డులు, అంబేద్కర్ కాలనీలో ప్రచారం చేశారు. అనంతరం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, మాదిగల సమగ్ర అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం రావా లంటే బిజెపి, టిడిపి, జనసేన కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్, ప్రధాన కార్యదర్శి పెన్నప్ప, సీనియర్ నాయకులు గోవిందు, తిప్పేస్వామి, తాలూకా అధ్యక్షులు వన్నూరుస్వామి, ఉపాధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శి తిప్పే స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి యేసుప్ పాల్గొన్నారు.

టిడిపికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వైసిపి పాలన ఆరంభం నుంచి అరాచకాలే

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

వైసిపి ప్రభుత్వం ఆరంభం నుంచి అరాచకాలు అంతులేకుండా పోయాయని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని దేవమ్మ కాలనీ, రాచప్పకుంట, మండలంలోని చాపిరి, ఓబుళాపురం, బ్రహ్మసముద్రం, కుందుర్పి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు గురువారం పట్టణంలో టిడిపిలో చేరగా సురేంద్రబాబు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మాజీ జడ్పిటిసి, మార్కెట్ రామన్న కుటుంబ సభ్యులు మాట్లాడు తూ వైసిపి ఐదేళ్ల పాలనలో వారి అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న దిన మార్కెట్‌ని కూడా దౌర్జన్యంగా తొలగించి వీధిన పడేశారని వాపోయారు. ఇలాంటి దౌర్భాగ్య పాలన మనకొద్దని టిడిపిలో చేరామని స్పష్టం చేశారు. జగన్ పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ కరువైందని ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, ఇసుక దోపిడీ, నకిలీ మద్యం అమ్మకాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. సురేంద్రబాబు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అంటూ రైతులకు కుచ్చుటోపి పెట్టారని గుర్తుచేశారు. నవరత్నాలు పేరుతో ప్రజలను మోసం చేసి నిలువునా ముంచారని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఈ నెల 13వ తేదీ ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా అంబికా లక్ష్మినారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మార్కెట్ రమేష్, రవి, ఓబుళాపురం తిమ్మప్ప, మహిళా సంఘం నాయకురాలు గంగమ్మ పాల్గొన్నారు.

సురేంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

'పది' ప్రతిభావంతులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెడల్స్

ప్రజాశక్తి-రాయదుర్గం

2023-24 పదో తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గోల్డ్, సిల్వర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. పట్టణంలోని సమైక్యాంధ్ర భవన్‌లో గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంఇఒ రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వీరేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, ఏపి రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ వెల్ఫేర్ అసోసియే షన్(యేవ) తాలూకా కార్యదర్శి కోట్రేష్, స్వధర్మ సేవా సమితి నిర్వాహకులు కలగోడు మనోజ్, అంబేద్కర్ రక్త దాతల సంఘం ప్రతినిధి మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 146 మందికి గోల్డ్, సిల్వర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎపి ఎన్జీవో భవన్‌లో అభినందన సభ నిర్వహించి విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించారు. అతిథులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా బాలికలకు చిన్నవయసులోనే వివాహం చేయకుండా బాగా చదివించాలన్నారు. విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలతో పాటు స్వామి వివేకానంద జన విజ్ఞాన వేదిక పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం తాలూకా అధ్యక్షులు తిప్పేస్వామి, కుమార్‌నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్, లోకేష్, శీన, రమేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెడల్స్, ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో గురువారం పలువురు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఆ వార్డులో ఉండే బెస్త సంఘం జిల్లా అధ్యక్షుడు జయసాయి ఆయన కుటుంబ సభ్యులతో పాటు పలువురు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వారికి శ్రీధర్‌రెడ్డి వైసిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో సిఎం జగన్, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ వార్డులోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన నాయకులు

వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-లేపాక్షి

లేపాక్షిలో గురువారం వైసిపి హిందూపురం అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు దీపిక, బోయ శాంతమ్మ ప్రధాన రహదారిలో రోడ్డు షో నిర్వహించారు. వారు మాట్లాడు తూ గత ఐదేళ్లలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించిన వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. మేము స్థానికంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దీపికను, ఎంపీగా బోయ శాంతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నారాయణ స్వామి, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, సర్పంచి ఆదినారాయణ, లేపాక్షి నారాయణ స్వామి, నిస్సార్, నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-రాయదుర్గం

డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామానికి చెందిన 18 కుటుంబాలు గురువారం పద్మనాభ రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, బాబు, ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరాయి. మురడి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి, హనుమంత రెడ్డి, ఆంజనేయులు, రామచంద్రారెడ్డి, గంగప్ప, తిప్పేస్వామి, శివ, దేవేంద్ర, వన్నూరుస్వామి, భీమన్న, ఆనంద్, భాస్కర్, తిప్పన్న, పరమేశ్వర, తిమ్మరాజు, భీమన్న, తదితరులకు రాయదుర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వైసిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ భోజరాజ్‌నాయక్, మండల కన్వీనర్, వన్నూరు స్వామి, పద్మనాభ రెడ్డి, మహేష్‌బాబు, ఈశ్వర్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, నాగరాజు, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మెట్టు సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

నాటుసారా ఊట స్వాధీనం

కళ్యాణదుర్గం : నాటుసారా తయారీ కోసం ఏర్పాటు చేసిన వెయ్యి లీటర్ల ఊటను స్వాధీనం చేసుకున్నట్లు కందుకూరు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్ఐ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తాళ్లూరు గ్రామ పరిసరాల ప్రాంతంలో నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించి నాటుసారా ఊటను స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

ప్రజాశక్తి

ప్రజల దాహార్తి తీర్చలేని జగన్ ప్రభుత్వం

టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారథి, సవితమ్మ

ప్రజాశక్తి-రొద్దం

జగన్ ప్రభుత్వం ప్రజలకు తాగనీరు కూడా సక్రమంగా అందించలేని దుస్థితిలో ఉందని హిందూపురం టిడిపి ఎంపీ అభ్యర్థి బికె. పార్థసారథి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తీవ్రస్థాయి లో విమర్శించారు. ఆయన గురువారం మండలంలోని కంబాలపల్లి గ్రామ పంచాయతీలోని కంబాల పల్లి, బీదానపల్లి, నారనాగేపల్లి, కనమర, రాచూరు, నాగిరెడ్డిపల్లి, కుర్లపల్లి, సుబ్బారాయప్పగారి కొట్టాల, కందుకూర్లపల్లి, చిన్నకోడిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కంబాలపల్లి గ్రామంలో సర్పంచి మంజు ఆధ్వర్యంలో గజమాల వేశారు. నారనాగేపల్లిలో బికె పార్థసారథి, సవితమ్మపై గ్రామస్తు లు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. సవితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప జగన్ సర్కార్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని వివరించారు. బికె.పార్థసారథి మాట్లా డుతూ 2019 ఎన్నికల్లో జగన్ ఒక్క ఛాన్స్ అని అడగ్గా ప్రజలు అధికారం కట్టబెట్టారని, అయితే గత ఐదేళ్లలో జగన్ అండ్ కో రాష్ట్రాన్ని సర్వనాశం చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబు హయాంలో గ్రామ గ్రామానా రూ. లక్షలు వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్లు, నారనాగేపల్లిలో హై స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. పలు ఆలయాలకు కమ్యూనిటీ భవనాలు ఇచ్చామన్నారు. రూ. 3 కోట్లతో పెన్నానదిలో బ్రిడ్జి పనులు చేపట్టామన్నారు. కియా పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. ఇంకా 15 పరిశ్రమలు రావాల్సిన పరిస్థితి ఉండేదని, వైసిపి అధికారంలోకి రాగానే జగన్, ఎమ్మెల్యే శంకర నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్ టాక్స్‌లకు భయపడి ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కనుమర, నారనాగేపల్లి గ్రామాల్లో 15 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరగా వారికి సవితమ్మ, బికె.పార్థసారథి పసుపు కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, చంద్రమౌళి, చిన్నపయ్య, జివిపి నాయుడు, మాధవనాయుడు, నరసింహులు, మనోహర్, కంబాలపల్లి సర్పంచి మంజు, తురకలాపట్నం నాగేంద్ర, గొబ్బరంపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీ అభ్యర్థి బికె.పార్థసారథి, ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

'మెట్టు'కు మద్దతుగా భార్య ప్రచారం

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి మద్దతుగా గురువారం ఆయన సతీమణి మెట్టు యశోదమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె స్థానిక వైసిపి శ్రేణులతో కలిసి పట్టణంలోని 29వ ఎన్నికల వార్డులో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే జగన్ ప్రకటించిన నూతన ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలను ఓటర్లకు తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డిని, ఎంపిగా శంకరనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే ఆమె ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. యశోదమ్మ మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడుతున్న జగన్‌కు మరోమారు అండగా నిలవాలని కోరారు. సంక్షేమ, అభివృద్ధి పాలన కొనసాగేందుకు మళ్లీ వైసిపిని ఆదరించాలని కోరారు. ఆమె వెంట పార్టీ టౌన్ కన్వీనర్ ఆరవ శివప్ప, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, వార్డు ఇన్‌ఛార్జులు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వైజాగ్ రిబ్కా, రవి, చేనేత అధ్యక్షులు చుంచుల నాగప్ప, శివ, గోవిందరాజులు, అల్తాఫ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గంలో 5న ఉచిత ఖత్నా

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని అంజుమన్ అజ్మతుల్ ఇస్లాం అహలే సున్నత్ వల్ జమాత్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ ఉచితంగా ఖత్నా, సున్తీ(వడుగులు) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ శర్మాస్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ(ఆదివారం) ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ బళ్లారి రోడ్డులో ఉన్న మదరసా జామియా అన్వర్ ఉలూమ్‌లో పిల్లలకు ఉచితంగా సున్తీ చేయిస్తామన్నారు. పిల్లలకు సున్తీ చేయించాలనుకునే తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను రాయదుర్గం అంజుమన్ కాంప్లెక్స్‌లో లేక సమీపంలోని మసీదుల్లో నమోదు చేయించుకోవాలని సూచించారు. సున్తీ(వడుగులు) చేయించుకునే వారికి 11 రకాల నిత్యవసర సరుకుల కిట్‌ను పంపిణీ చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా, అంజుమన్ అజ్మతుల్ ఇస్లాం కార్యదర్శి లడ్డు మొహమ్మద్ షఫీ, కోశాధికారి అహ్మద్‌హుస్సేన్, సహాయ కార్యదర్శి హుజేఫా, సభ్యులు ఖాశీం, జాకీర్, ఉమర్‌వలి, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

నలుగురు వాలంటీర్లు రాజీనామా

రాయదుర్గం రూరల్ : మండలంలో గురువారం నలుగురు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ అల్లాబకాష్ తెలిపారు. రాజీనామా చేసిన వారిలో 74-ఉడేగోళంకు చెందిన గజేంద్రకుమార్, శివరాజు, మైలారప్ప, పల్లేపల్లికి చెందిన అజయ్ ఉన్నారు. వారు మాట్లాడుతూ ప్రతిపక్షాల అసత్య ఆరోపణలకు మనస్థాపం చెంది రాజీనామా చేశామని స్పష్టం చేశారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate: **Daggupati Prasad (Daggupati Venkateswara Prasad) S/o Daggupati Chinnarappa, D.No. 2/57, M.Bandameedapalli Village, Rapthadu Mandal, Anantapur District.**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

Name of Election : **General Elections,2024 APLA**

Name of Constituency : **153-Anantapur Urban Assembly Constituency.**

I, Daggupati Prasad (Daggupati Venkateswara Prasad), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	The Special Judicial First-Class Magistrate Mobile for Trial of Cases under PCR Act-cum-II Addl. Junior Civil Judge Court, Ananthapuramu.	56/2015 29/04/2015	The Hon'ble High Court of Andhra Pradesh in I.A.No.1 of 2013 in CRLRC No.1049 of 2023 and the Hon'ble High Court has passed interim order on 20-12-2023 and stayed until next date of hearing.	Under sections 147 (Guilty of rioting), 148 (whoever is guilty of rioting, being armed with a deadly weapons), 307 (Attempt to Murder), 302 (Murder), 120(b) r/w 149 IPC (With a intention by all to commit Criminal Conspiracy) Bhumireddy Prasad Reddy was murdered by some persons. Rapthadu Police have registered a case in Cr.No.56/2015 and included my name as A12. After investigation into the matter, the police have deleted my name in the above case. Subsequently, the complainant by name K.Vamsi Krishna Reddy has filed protest petition in PRC No.16/2019 on the file of the Special Judicial First Class Magistrate Mobile for Trial of Cases under PCR Act-cum- II Addl. Junior Civil Judge Court, Ananthapur. The said court took the case on cognizance under sections mentioned above in column No.C. Aggrieved by the above action, I have preferred an appeal on the file of the Hon'ble High Court of Andhra Pradesh in I.A.No.1 of 2013 in CRLRC No.1049 of 2023 and the Hon'ble High Court has passed interim order on 20-12-2023 and extended interim stay orders until next hearing.

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No	Name of Court & Date (s) of Order (s)	Description of office (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not applicable	Not applicable	Not applicable
2	Not applicable	Not applicable	Not applicable
3	Not applicable	Not applicable	Not applicable

Sd/-
DAGGUPATI PRASAD (DAGGUPATI VENKATESWARA PRASAD)
153-Ananthapuramu Urban Assembly Constituency,

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి : వైసిపి

ఓటు అభ్యర్థిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్

ఓడిసిలో వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - నంబులపూలకుంట

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఎన్పీకుంట మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని వెలిచలమల, వెస్ట్ నడిమిపల్లి పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, బాలకృష్ణ నాయుడు, హరీష్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, లీగల్ సేల్ జోనల్ ఇన్‌చార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, సర్పంచి ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : రాష్ట్రాభివృద్ధి వైసిపితోనే సాధ్యమని ఎంపిపీ పర్వీన్ షామీర్‌బాషా, సర్పంచి గోవిందు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల బాబా, జానీబాషా, హిదాహితుల్లా, నాజరీన్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. గురువారం కదిరి మున్సిపల్ పరిధిలోని 33 వ వార్డులో స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేసిందన్నారు. టిడిపిలో నుండి వైసీపీలోకి వలసలు పర్వం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలికలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ జోనల్ ఇన్‌ఛార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకష్ణ, పట్టణ కౌన్సిలర్లు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు: పుట్టపర్తి గడ్డపై వైసీపీని గెలిపించుకుందామని వైసిపి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తంగెడుకుంట పంచాయితీలోని బుచ్చి రాజు గారి పల్లి మదకవారిపల్లి అప్పానపల్లి తదితర గ్రామాలలో ఆయన గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకుడు తుమ్మల షామీర్ భాష, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : కూటమికి ఓటు వేస్తే వారు అధికారంలోకి వచ్చాక టీడీపీ సానుభూతిపరులకే సంక్షేమ పథకాలు అందుతాయని, అలాంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని వైసిపి మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోటి సురేష్ పిలుపునిచ్చారు. గురువారం బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీ, మారుతినగర్లో వారు ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ ఈడిగ కాళప్ప, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, బోయ సంఘం జిల్లా అధ్యక్షులు సాయి, ఎస్సీ సెల్ నాయకులు ముసలప్ప, నాయకులు యోగానందాచారీ, చర్మాల సురేష్ తదితరులు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

మండల పరిధిలోని రామాంజులపల్లి బస్ స్టాఫ్ వద్ద అనంతపురం–కదిరి జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.కడప టౌన్ నుంచి అనంతపురంలోని జెఎన్టియులో సర్టిఫికెట్ల కోసం స్వరాజ్, శరత్‌రెడ్డి అనే యువకులు కారులో వస్తున్నారు. వీరి వాహనం మండల పరిధిలోని రామాంజులపల్లి వద్దకు రాగానే అనంతపురం నుంచి కదిరి వైపు వెలుతున్న ఐచర్ వీరి కారును ఢీ కొంది. ఈ ప్రమాదంలో కారు డివైడర్‌ను ఎక్కి పక్కరోడ్డు వైపునకు దూసుకుపోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వారు ఇద్దరితో పాటు కారు డ్రైవర్ గాయపడ్డాడు. వీరిని స్థానికులు ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స ఆనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.

లారీ బోల్తా

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలంలోని 44 వ నెంబరు జాతీయ రహదారి కనిశెట్టిపల్లి గ్రామ సమీపంలో కూల్ డ్రింక్స్ లారీ బోల్తా పడిన ఘటన గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి హోసూరు వెలుతున్న మ్యాంగో స్లైస్ కూల్ డ్రింక్స్ తీసుకెళుతున్న లారీ కనిశెట్టిపల్లి వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కి గాయాలు కాగా బాగేపల్లి ప్రభుత్వాసుత్రికి తరలించారు. లారీలో ఉన్న స్లైస్ బాటిల్స్ కేసులు క్రింద పడిపోవడంతో వాహనదారులు,స్థానికులు గంటల వ్యవధిలోనే అన్నీ ఖాళీ చేసేశారు. పోలీసులు ఘటనా స్థలికి చేరేలోపే ఇలా ఖాళీ అవ్వడంతో వారు చేసేది లేక మిన్నుకుండిపోయారు. కాగ ఈ ఘటనపై ఎటువంటి పిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చెల్లాచెదురుగా పడిపోయిన కూల్‌డ్రింక్ బాటిళ్లు

ల్యాండ్ యాక్ట్‌తో భూములన్నీ జగన్ చేతుల్లో బందీ : పల్లె

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ యాక్ట్ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని అప్పులు తెచ్చుకునేందుకు జగన్ రెడ్డి ఈ భూ చట్టం తీసుకొచ్చారని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పుట్టపర్తి మున్సిపాలిటీలోని బీడుపల్లి, బీడుపల్లి తండా, బ్రాహ్మణ పల్లి, తదితర గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు నెలవారి పరీక్షలు, ప్రసవాలు, బాలింతలకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని, ఆధార్ కార్డు కలిగి ఉన్న వారందరికీ కూడా ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బిపి, షుగర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకొని, తగిన మందులను తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాత, నూతన ఆసుపత్రులలో కూడా రోగులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తగా మసలుకోవాలని తెలిపారు.

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి ముదిగుబ్బ

మండల పరిధిలోని మలకవేముల పిహెచ్‌సిని డిప్యూటీ డిఎంహెచ్ఒ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగేంద్ర నాయక్, వేణుగోపాల్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను విడుదల చేస్తున్న నాయకులు

పింఛను సొమ్ముకు నానాపాట్లు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

సామాజిక పింఛను సొమ్ముకోసం లబ్ధిదారులు నానాపాట్లు పడ్డారు. పింఛన్ల పంపిణీలో భాగంగా ప్రభుత్వం ఈసారి బ్యాంకుల ద్వారా డబ్బులను పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబందులు పడ్డారని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐమండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, తుమ్మల చిన్నప్ప తదితరులు గురువారం స్థానిక యూనియన్ బ్యాంకు వద్దకు వెళ్లి అక్కడ పింఛన్ తీసుకోవడానికి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆ బ్యాంకు మేనేజర్ లోకనాథ్ కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాలతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక రోగులు బ్యాంకుకు వెళ్లి పింఛన్ తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ సిబ్బంది లబ్ధిదారులకు వెంటనే పింఛన్ ఇవ్వకుండా చాలా కాలం నుంచి బ్యాంకులో లావాదేవీలు జరపలేదని, అకౌంట్ వాడుకలో లేదని, అకౌంట్లో మినిమం బాలన్స్ లేదని సాకులు చెబుతున్నారన్నారు. బ్యాంక్ అధికారులు ఎటువంటి నిబంధనలు లేకుండా బ్యాంకుకు వచ్చిన లబ్ధిదారులందరికీ తక్షణమే పింఛన్ డబ్బులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉమ్మడి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం

హిందూపురం టిడిపి ఎంపీ అభ్యర్థి బికె.పార్థసారథి

ప్రజాశక్తి -సోమందేపల్లి

ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో తో అన్ని వర్గాలకి న్యాయం జరుగుతుందని హిందూపురం పార్లమెంట్ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బి. కె. పార్థసారథి పేర్కొన్నారు. గురువారం పెనుకొండ పట్టణంలోని పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో ను హిందూపురం పార్లమెంట్ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బి.కె.పార్థసారథి, శ్రీసత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు కొల్లకుంట ఆంజినప్ప, టీడీపీ నాయకులు కురుబ కష్ణమూర్తి తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా బి. కె. పార్థసారథి మాట్లాడుతూ ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో తో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందన్నారు. డి కార్యక్రమంలో పెనుకొండ మండల కన్వీనర్ సిద్దయ్య, టౌన్ కన్వీనర్ రవిశంకర్, రొద్దం మండలం ప్రధాన కార్యదర్శి మురళి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బిఎస్‌పి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సాకే వినయ్ కుమార్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని మల్ల కాలువ ధర్మపురి సుబ్బారావుపేట తిప్పేపల్లి రాయల చెరువు సి బత్తలపల్లి ఓబులాయన పల్లి తుమ్మల గ్రామాలలో తన ప్రచారాన్ని కొనసాగిస్తూ తమ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్నాథ్, కిరణ్, అశోక్, రేగాటిపల్లి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ నిర్వహణకు విరాళం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

మండల పరిధిలోని గరుడం పల్లి దగ్గర చిగిచెర్ల రోడ్డు వద్ద గల కాశీనాయన ఆశ్రమ అభివృద్ధికి కోటిరెడ్డి గంగిరెడ్డి కీర్తిశేషులు కోటిరెడ్డి కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు విరాళం అందజేశారు. 29వ వార్డు సుందరయ్య నగర్ కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత కోటిరెడ్డి బాల్‌రెడ్డి, చిరంజీవి కోటిరెడ్డి చరణ్ సింహారెడ్డి వారి కుటుంబ సభ్యులు రూ.28,500 లను అందజేశారు.

'సంక్షేమం' కొనసాగాలంటే జగనే రావాలి

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, అనంత

ప్రచారంలో పాల్గొన్న అనంత వెంకటరామిరెడ్డి, శంకరనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ మరోసారి సిఎం కావాలని వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం అనంతపురం రూరల్ పరిధిలోని రుద్రంపేట బైపాస్‌తోపాటు పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా శంకరనారాయణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ సచివాలయాలు, వాలంటీర్లను తీసుకొచ్చి ఇంటింటికీ నేరుగా సంక్షేమ పథకాలను చేరవేస్తున్నారన్నారు. ఆయా పథకాలు కొనసాగాలంటే జగన్ మరోసారి సిఎం కావాలన్నారు. ఒకవేళ టిడిపికి ఓటు వేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోతాయని హెచ్చరించారు. కావున వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డిని ఆశీర్వదించి జగన్‌ను మరోసారి సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఓట్లు, సీట్ల కోసం మాయమాటలు చెబుతున్న చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. టిడిపి నాయకులు ఎన్నికల్లో తప్ప మిగతా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండరన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తారన్నారు. కరోనా సమయంలో ఒక్క టిడిపి నాయకుడు అయినా ప్రజల వద్ద కనిపించాడా.. అని ప్రశ్నించారు. కావున ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వైసిపి నాయకులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేనిఫెస్టో తర్వాత ప్రజాస్పందన రెట్టింపు

టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

హోటల్ నిర్వాహకులను ఓటు అభ్యర్థిస్తున్న దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్‌డిఎ కూటమి ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజాస్పందన రెట్టింపు స్థాయిలో కనిపిస్తోందని అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం నగరంలోని 10వ డివిజన్ రాణీనగర్‌లో మాజీ కార్పొరేటర్ పావురాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో తర్వాత తాము అనంతపురం అర్బన్‌తో పాటు జిల్లాలోని 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా పింఛన్లు రూ.4వేలకు పెంపు, బీసీలకు ఇవ్వనున్న అవకాశాలు, డీఎస్సీపై తొలి సంతకం వంటి వాటిపై మంచి స్పందన వస్తోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు నగరాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై స్పష్టమైన ఆలోచనతో ఉన్నామన్నారు. తనను ఆదరించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూప, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, కంఠాదేవి, రాయలసీమ బలిజ యువజన సంఘ యువజన అధ్యక్షుడు తొండపాటి రమేష్, మాజీ కార్పొరేటర్ వడ్డే భవాని, రవి, ఆర్టీసీ చంద్ర, ఈశ్వరయ్య, చికెన్ నారాయణస్వామి, మున్వర్, మసూద్, సురేష్, ఆది, రమాదేవి, రాణి, గుర్రం నాగభూషణం, పాములరాయి వెంకటేష్, డేగల కృష్ణమూర్తి, జనసేన నాయకుడు జయరామిరెడ్డి, కృష్ణ, సత్తి, మంజు, రాజా, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి మాజీ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి, వైసిపి నేత కృష్ణం రఘు

మాజీ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి, వైసిపి నేత కృష్ణం రఘు, మారుతీప్రసాద్, జనార్ధన్, రామాంజినేయులు, రవీంద్రబాబు, శ్రీకాంత్‌తో పాటు 500 మంది టిడిపిలో చేరారు. వీరికి దగ్గుపాటి ప్రసాద్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వైసిపి కోసం ఎంతో కష్టపడినా తగిన గుర్తింపు లేదన్నారు. పైగా తమ డివిజన్‌లో చిన్న పని చేయాలన్నా అందరి చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ఈనేపథ్యంలో టిడిపి మేనిఫెస్టో, దగ్గుపాటి నాయకత్వంపై నమ్మకంతో టిడిపిలో చేరినట్లు వివరించారు.

ప్రచారంలో దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి

నగరంలోని 7వ డివిజన్‌లో ఉన్న నీరుగంటి వీధి, సాయంత్రం రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలోని రామయ్య కాలనీ, కళాకారుల కాలనీ, రిక్షా కాలనీల్లో దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిన్నటి వరకూ ప్రజలంతా సూపర్ సిక్స్ పథకాల గురించి మాత్రమే మాట్లాడుకున్నారని, ఇప్పుడు కూటమి మేనిఫెస్టోపై చర్చించుకుంటున్నారని వివరించారు. కచ్చితంగా అర్బన్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

నిర్భయంగా ఓటు వేయండి : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్పీ అమిత్‌బర్దర్ సూచించారు. గురువారం జిల్లాకేంద్రంలో బిఎస్ఎఫ్, ఏపీఎస్పీ 14వ బెటాలియన్, స్పెషల్ పార్టీ పోలీసులతో కవాతు నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతోపాటు సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు సాగింది. క్లాక్ టవర్ నుంచి ప్రారంభమైన కవాతు సుభాష్‌రోడ్డు, సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ సర్కిల్, సంగమేష్ సర్కిల్, అంబేద్కర్ నగర్, మున్నానగర్, గాంధీబజార్, తాడిపత్రి బస్టాండు, తిలక్ రోడ్డు, శ్రీకంఠం సర్కిల్, ఆర్ ఎఫ్ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి క్లాక్‌టవర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పారదర్శక, ప్రశాంత ఎన్నికల నిర్వహణే తమ లక్ష్యమన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును అర్హులందరూ వినియోగించుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఎన్నికల వేళ గొడవలు, అల్లర్ల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక అంబేద్కర్ నగర్‌లో కాలనీవాసులతో మాట్లాడి ఓటు హక్కుపై చైతన్యం చేశారు. గౌసుల్‌వారా వీధిలో ఉన్న మొరార్జీ మున్సిపల్ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని విజిట్ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, బిఎస్ఎఫ్ ధర్మేంద్రసింగ్, 14 బెటాలియన్ డీఎస్పీ వెంకటరెడ్డి, నగర సి.ఐలు రెడ్డెప్ప, ధరణికిశోర్, నారాయణరెడ్డి, సి.ఐ జయంత్‌కుమార్ సింగ్, బిఎస్ఎఫ్ సాయుధ బలగాలు, 14 బెటాలియన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

నీటి సంపులో పడి బాలుడు మృతి

మృతిచెందిన జిశాంత్

గుంతకల్లు : పట్టణ శివారు ప్రాంతంలోని బెస్త కాలనీకి చెందిన జిశాంత్ (4) గురువారం ఇంటి బయట ఆడుకుంటూ పొరపాటున నీటి సంపులో పడి మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. జిశాంత్ తన అక్క అయేషాతో కలిసి ఇంటి బయట ఆడుకుంటున్నారు. అయితే ఇంటి ముందు ఉన్న సంపు మూత తెరిచి ఉండడాన్ని గమనించకుండా పిల్లవాడు అటువైపుగా పరిగెత్తుకుంటూ వెళ్లి సంపులో పడిపోయాడు. గమనించిన అక్క ఇంట్లోకి వెళ్లి తండ్రి మహబూబ్ దౌలాకి చెప్పింది. వెంటనే అతడు వచ్చి సంపులో పడిపోయిన బాలుని బయటకు తీసేలోపు నీరు తాగడంతో కడుపు ఉబ్బిపోయింది. వెనువెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కసాపురం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంతిమ విజయం వైసిపిదే : విశ్వ

ఓటర్లను అభ్యర్థిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో అంతిమ విజయం ప్రజారంజక పాలన అందించిన వైసిపిదే అని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఉరవకొండ మండల పరిధిలోని మైలారంపల్లి, రాచేపల్లి, కౌకుంట్ల, రాంపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పయ్యావుల కేశవ్ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. కనీసం తన సొంత పంచాయతీలో ఇప్పటి వరకూ మౌలిక వసతులు కల్పించలేదని విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, సామాజిక, ఆర్థిక రంగాల్లో అన్నివర్గాలనూ అభివృద్ధి పథంలో నడిపామన్నారు. కావున ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీ గోరంట్ల మాధవ్, నాయకులు నరసింహులు, బోయ వెంకటేశులు, రాకెట్ల ఆనంద్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు. కాగా ఉరవకొండలోని మాస్టర్ సివిల్‌లో స్థానిక నాయకులతో విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే విడపనకల్, జనార్ధనపల్లి, మాళాపురం గ్రామాల్లో యువనేత ప్రణయ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని కోరారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని వినాయక నగర్, అంబేద్కర్ ఎస్సీ కాలనీల్లో వైసిపి నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు బి.శివలింగప్ప, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, కరుణాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సమన్యాయం

ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్‌రెడ్డి

మహిళలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

రాష్ట్రంలోని పేదలకు సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం ఉరవకొండ పట్టణంలోని గుంతకల్లు రోడ్డు, నెహ్రూ కాలనీ, సత్యనారాయణపేట, పాతపేటతోపాటు వజ్రకరూరు మండల పరిధిలోని చిన్నహోతూరు, పెద్దహోతూరు గ్రామాల్లో వామపక్ష నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరిగి గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను గుర్తు చేస్తూ పదేళ్లలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అవలంభించిన వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే కేంద్రంతోపాటు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాగా మధుసూదన్‌రెడ్డి గెలుపు కోసం తనయుడు తనయుడు అవినాష్‌రెడ్డి ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు, రేనిమాకులపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఒకసారి అవకాశం ఇచ్చి తమ నాన్నను గెలిపించాలని అభ్యర్థించారు.